నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 13, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు



## ప్రజల సౌకర్యార్థమే హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టు

- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలంటే కోర్టుల సంఖ్య పెంచాలి

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే..



16లో...

## సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీలు

రెండవ రోజుకు చేరిన సమ్మె



- వేతనాల పెంపుకు డిమాండ్
- సర్వీస్ క్రమబద్ధీకరించాలి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4203 కేంద్రాలు

ప్రభాతవార్త, సూర్యాపేట : చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ప్రోగ్రాంలో భాగంగా 1975లో భారత ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఆరు సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు పోషణ, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడం పిల్లల సరైన మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి పునాది వేయడానికి అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొంత కాలంగా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి, సంబంధిత శాఖ అధికారులకు అంగన్‌వాడీ టీచర్లు విన్నవించారు. స్పందన కొరవడడంతో సమ్మెకు దిగారు.


2లో...

## డిటిసిపితో గాలం...!

- అనుమతి లేకుండానే సేల్స్
- రియల్ వ్యాపారం కొత్త పుంతలు

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : నల్లగొండ జిల్లాలో రియల్ వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతుంది. అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి అన్ని అనుమతులున్నాయంటూ అమాయకులకు ప్లాట్లు అంటగట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రియల్ వ్యాపారులు సమీప ప్రాంతాల వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా బోర్డులు పెట్టి విక్రయిస్తున్నారు. పట్టణ పరిధిలోని డెవలపర్స్ పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్‌కు డిటిసిపి అనుమతులు లేకుండా ఏకంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి డిటిసిపి అనుమతులున్నాయంటూ కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు. వెంచర్లలో రోడ్లు, మురికి కాలువలు, కరెంటు స్థంభాలుపాతి అన్ని అనుమతులు ఉన్నాయి. ఇక ఇల్లు కట్టుకోవడమే అంటూ ప్రచారం చేపడుతున్నారు. మరీ బాహాటంగానే అబద్ధపు ప్రచారం చేస్తుంటే సంబంధిత అధికారుల కంటపడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా బోగస్ వెంచర్లతో కొనుగోలు జాగ్రత్తగాఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వివరాలు 2 లో..






## చోరీకి పాల్పడిన హిజ్రాలు అరెస్టు

కారు, తులంన్నర బంగారు గొలుసు, ఐదు ఫోన్లు


చౌటుప్పల్, ప్రభాతవార్త : జాతరలో డ్యాన్స్, ఈవెంట్స్ చేసుకుని జీవనం సాగిస్తున్న హిజ్రాలు చెడు వ్యసనాలకు బానిసలై అక్రమంగా డబ్బు సంపాదించాలన్న దురుద్దేశంతో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులతో కూడిన అంతర్ రాష్ట్ర హిజ్రాల ముఠాను చోరీ జరిగిన 24 గంటల వ్యవధిలోనే చౌటుప్పల్ పోలీసులు ఛేదించారు. చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

2లో...

## మళ్లీ పోతున్న మాఫీ నిధులు

- బకాయి వడ్డీలు చెల్లిస్తేనే మాఫీ నిధుల చెల్లింపులు
- అయోమయంలో అన్నదాతలు
- సమగ్ర సమాచారం లేదని చేతులెత్తేస్తున్న

గుండాల ప్రభాతవార్త : ప్రభుత్వం వ్యవసాయ రైతంగానికి ఉపశమనం కల్పించాలనే బృహత్కార లక్ష్యంతో రుణమాఫీకి పచ్చజెండా ఊపితే బ్యాంకర్లు మాత్రం వాత పెట్టి వెన్న పూస్తున్నారు. దశాబ్ద కాలం నాటి వడ్డీబకాయిలు చెల్లిస్తేనే మాఫీ నిధులు జమ చేస్తామని నిర్మోహమాటంగా తేల్చి చెప్తున్నారు. ఉదాహరణకు ఒక రైతు డిసెంబర్ 11, 2018లోపు లక్షలోపు పంట రుణం పొంది మాఫీ జాబితాలో అర్హత పొందారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ రుణమాఫీ చేస్తుందని ఆశతో తీసుకున్న రుణాలను సదరు రైతు చల్లించకపోవడంతో తీసుకున్న రుణానికి డబలల్ వడ్డీ కావడంతో బ్యాంకర్లు బకాయి వడ్డీలు చెల్లిస్తేనే రుణమాఫీ వచ్చిన నిధులు చెల్లిస్తామని మొండికేస్తుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రుణమాఫీ నిధులను బకాయి వడ్డీల చెల్లింపులకు రైతుల ప్రమేయం లేకుండానే బ్యాంకులు దారి మళ్లింపులు చేస్తున్నారు.




2లో...

# సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీలు

మొదటి పేజీ తరువాయి

పలు ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీస్‌ను ప్రభుత్వం క్రమబద్ధీకరించడ ంతో తమ సమస్యలు కూడా పరిష్కారమవుతాయని అంగన్‌వాడీ టీచర్లు సమ్మెకు దిగారు. ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, విఆర్‌ఎలు, కాంట్రాక్టు లెక్చరర్లు, గురుకుల కాంట్రాక్టు టీచర్లు, జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను ప్రభుత్వం క్రమబద్ధీకరించడంతో అంగన్‌వాడీ టీచర్లు కూడా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న నిరవధిక సమ్మె చేపట్టారు. ఐసిడిఎస్ అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ క్రమంలో కేంద్రాల తాళాలు ఇవ్వాలని అధికారులు అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. తాళాలు ఇచ్చేందుకు సిద్ధపడ్డారే తప్ప సమ్మెకు పూనుకోవడంలో మాత్రం వెనకడుగు వేయలేదు. మంగళవారం వారు చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరింది. సూర్యాపేట జిల్లాలో 1209, నల్లగొండ జిల్లాలో 2093, యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 4203 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కొన్ని కేంద్రాల్లో పనిచేసే టీచర్లు మాత్రమే సమ్మె చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 60-70 శాతం మేరకు అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది సమ్మె చేస్తున్నారు. మిగిలిన వారు కూడా సమ్మెలో పాల్గొనే విధంగా సిఐటియు నాయకులు కృషి చేస్తున్నారు. అందరూ భాగస్వామ్యమైతేనే ఆందోళనకు బలం చేకూరుతుందని, ఐక్యతతో ఉద్యమిస్తే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చనే ఉద్దేశ్యంతో సిఐటియు నాయకులు అందరినీ ఒకతాటిపై తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్లకు నెల వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పదవీ విరమణ అనంతరం రూ. 10 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఎప్పటి నుండో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులకు, ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని సిఐటియు నాయకులు పేర్కొంటున్నారు. సమస్యలు ఉన్నచోటే సిఐటియు ఉంటుందని నాయకులు పేర్కొంటూ వారి సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. వేతనం రూ. 26 వేలకు పెంచాలని, ఉద్యోగ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచాలని, పదవీ విరమణ పొందిన టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు ఇవ్వాలని, పెన్షన్ ఇస్తూ సీనియారిటీ ప్రకారం వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఐసిడిఎస్ పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, వాటి బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎన్నో అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణల్లో, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో కేంద్రాల నిర్వహణ ఇబ్బందిగా మారింది. పక్కా భవనాలు మంజూరు చేసి నిధులు కేటాయించాలని సిఐటియు నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు. పనిభారం పెరుగుతున్న ఒదున వేతనాలు పెంచడంతో పాటు టీచర్ల విధులను సర్దుబాటు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం వర్గలకు పిలిచి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని అంగన్‌వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు అంటున్నారు. నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు మండిపోతున్నాయి. సామాన్యుల జీవనం భారంగా తయారైంది. ఈ క్రమంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం అన్యాయ మంటున్నారు. ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు విలువైన సేవలు అందిస్తున్నట్లు, నిత్యం పౌష్టికాహారం అందిస్తూ పిల్లల శారీరక పరిపుష్టికి చర్యలు తీసుకుంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై మండల, గ్రామ స్థాయిలో అధికారులు తమ సేవలను వినియోగించుకుంటున్నారని అంగన్‌వాడీ టీచర్లు అంటున్నారు. బిఎల్‌వోల విధులను కూడా నిర్వహిస్తున్నారు. సుమారు 50 రకాల విధులను నిర్వహిస్తూ విజయవంతానికి కృషి చేస్తున్న తమకు వేతనాలు పెంచకపోవడం, సర్వీస్ క్రమబద్ధీకరణ చేయకపోవడం సరైంది కాదంటున్నారు. వారు చేస్తున్న సమ్మెకు రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలుపుతున్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పాలకులను కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని అంగన్‌వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు పేర్కొనడంతో కేంద్రాల నిర్వహణ స్తంభించిపోనున్నాయి. ఈ క్రమంలోనే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నారు.

# చోరీకి పాల్పడిన హిజ్రాలు అరెస్టు



మొదటి పేజీ తరువాయి

రాజమండ్రికి చెందిన ఎ-1 నిందితులైన మండల శ్రావణి అలియాస్ సునీల్(21), ఎ-2 నిందితులైన దులాయి రజిత అలియాస్ పాండు(20), ఎ-3 నిందితులైనదిపూడి మాళవిక అలియాస్ చంటిబాబు, ఎ-4 నిందితులైన కందిపల్లి స్వర్ణ అలియాస్ సన్నాసిరావు(19), ఎ-5 నిందితులైన కర్రి పద్మ అలియాస్ మూర్తిలు అందరు రాజమండ్రికి చెందిన వారని, డ్యాన్సులు, ఈవెంట్స్ చేస్తూ జీవనం సాగించే వారన్నారు. వాటితో వచ్చిన డబ్బులను జల్సాలకు అలవాటు పడ్డారు. అట్టి డబ్బులు సరిపోకపోవడంతో దొంగ తనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వినాయక చవితి వేడుకలకు పాల్గొనేందుకు ఇద్దరు డ్రైవర్లు ఎ-6 నిందితులైన పాశ్వాన్ సాగర్(22), ఎ-7 నిందితులైన సానబోయిన దినేష్(22)లతో కలిసి హైదరాబాద్‌కు టిఎస్.07 ఎఫ్‌జె 6871 షిఫ్ట్ డిజైర్ కారులో వస్తున్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన ఎన్‌హెచ్-9 హోటల్ సమీపంలోకి రాగానేచౌటుప్పల్‌కు వస్తున్న లింగోజిగూడెంకు చెందిన ఐదరి రమేష్‌ను మోటార్ సైకిల్‌ను ఆపి అతడిపై ఉన్న తులంన్నర బంగారు గొలుసును అపహరించుకెళ్లారు. ఈ విషయంపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు ధర్యాప్తు చేస్తున్న తరుణంలో పైన పేర్కొన్నా ఐదుగురు హిజ్రాలు, ఇద్దరు డ్రైవర్లు మంగళవారం ఉదయం మల్కాపురం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులకు పట్టుబడినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుంచి తులంన్నర గొలుసు, ఆరు సెల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. చోరీ జరిగిన 24 గంటల వ్యవధిలోనే కేసును పరిష్కరించిన పోలీసులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ యాదగిరి తదితరులున్నారు.

# డిటిసిపితో గాలం...!

మొదటి పేజీ తరువాయి

జిల్లావ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకున్న నేపథ్యంలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇదే అదనుగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డిటిసిపి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నామంటూ సామాన్య జనాలను బురిడీ కొట్టిస్తున్నారు. తమ వెంచర్‌లోని ప్లాట్లను కట్టబెడుతూ ఒక కొత్తరకం భూదందాకు తెర తీస్తున్నారు. మున్సిపాలిటీలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు ఇదే అదునుగా భావించి వ్యవసాయ భూములను ప్లాట్లుగా చేసి హద్దురాళ్ల పాతి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని కొత్తపల్లి, కంచనపల్లి, చర్లపల్లి, దుప ్పలపల్లిరోడ్డు, మిర్యాలగూడ రోడ్డు పరిసరాలలో డెవలపర్స్ పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్ నిర్వాహకులు డిటిసిపి అ ప్రూవల్ ఉందంటూ సామాన్య ప్రజలకు ప్లాట్లు కట్టబెట్టేందుకు కొత్త రకం పంథాను మొదలు పెట్టారు. తాము ఏర్పాటు చేసిన వెంచర్‌కు డిటిసిపి అనుమతులున్నాయంటూ కొనుగోలుదారులను నమ్మబలికి ప్లాట్లు కట్టబెడుతున్నారు.

**డిటిసిపి నిబంధనలు ఇలా..!**

డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ క ంట్రీ ప్లానింగ్ (డిటిసిపి) నిబంధనల ప్రకారం వెంచర్ ఏర్పాటు చేసే ప్రదేశంలో రహదారులు, నీటివసతి, మురుగు కాలువలు, విధిదీపాలు నిర్మించి సంబంధిత గ్రామపంచాయితీకి కొంత స్థలం కేటాయించాలి. పనులన్నీ పూర్తయిన తర్వాత డిటిసిపి బృందం పరిశీలించి తదుపరి సంబంధిత లే ఔట్ యజమానికి డిటిసిపి పర్మిషన్ జారీ చేయాల్సి ఉంటుంది. సదరు యజమాని డిటిసిపి పర్మిషన్ తీసుకున్న తర్వాత నుంచి లే ఔట్లలో అమ్మకాలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ వెంచర్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా తమకు డిటిసిపి అనుమతి లభించిందని ప్రచారం చేసుకుంటున్నారు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు.

**కొత్తరకం దందా...**

జిల్లాలో అక్రమ వెంచర్ల నిర్వాహకులు కొత్త దందాకు తెరలేపుతున్నారు. డిటిసిపి పర్మిషన్ వచ్చాయంటూ మట్టితో రోడ్లు, చిన్న చిన్న డ్రైనేజీ పనులు చేసినట్లు హడావుడి చేసి అన్ని సౌకర్యాలు ఉన్నాయంటూ నమ్మబలుకుతున్నారు. బ్రోచర్లలో డిటిసిపి పర్మిషన్ ఉన్న వెంచర్‌లో ప్లాట్లు తీసుకోవడంతో భవిష్యత్‌లో ఎలాంటి నిర్మాణాలకైనా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదంటూ చెపుతూ ప్లాట్లను కట్టబెడుతున్నారు. డెవలపర్స్‌వారు ఏర్పాటు చేసిన లేఅవుట్ డిటిసిపి పర్మిషన్ తీసుకోకుండా నామ మాత్రపు పనులను చూపిస్తూ ప్లాట్లు కొనే యజమానులకు కుచ్చుటోపి పెడుతున్నారు. సొంతింటి నిర్మాణంకోసం స్థలాన్ని కొనుక్కోవడానికి ఆసక్తి చూపే మధ్యతరగతి వినియోగదారుడిని నిలువునా మోసం చేస్తున్నారు. డిటిసిపి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకొని మౌలిక సదుపాయాలు పూర్తి కాకుండానే అనుమతి లభించినట్లు వెంచర్ ముందు ప్లెక్సీలు, కరపత్రాలలో గొప్పలు ప్రస్తావిస్తూ వెంచర్‌కు కొత్త హంగులు ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకర్షించి ప్లాట్లు కట్టబెడుతున్నారు. ఇంతలా కొందరు అక్రమార్కులు చెలరేగిపోతున్నా అటువైపు అధికారులు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# మళ్లీ పోతున్న మాఫీ నిధులు

మొదటి పేజీ తరువాయి

ఇదేమిటని కొంతమంది రైతులు ప్రశ్నిస్తే బకాయి వడ్డీలను పూర్తిగా చెల్లిస్తే తిరిగి మాఫీ నిధులను మీ ఖాతాల్లో జమ చేస్తామని నిర్మొహమాటంగా తేల్చి చెప్పుతుండటంతో వ్యవసాయ రైతాంగం దిక్కుతోచని స్థితిలో సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం బ్యాంకర్ల తప్పిదాలతో అనేక గందర గోళ పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. వాస్తవంగా రుణమాఫీ నిధులను సెప్టెంబర్ రెండో వారంలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఇది ఇలా ఉంటే ఏ రైతు డిసెంబర్ 11, 2018లోపు రుణమాఫీ కింద అర్హత సాధించారో స్పష్టమైన జాబితాలు తయారు చేయాలని పలుమార్లు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి క్షేత్రస్థాయిలోని బ్యాంకుల సిబ్బందికి మార్గదర్శకాలను జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. బ్యాంకుల్లో చేసిన తప్పిదాలతో అనేక మంది రైతులు రుణమాఫీ నిధులు తిరిగి వెనుతున్నాయే తప్ప రైతుల ఖాతాల్లో జమకు నోచుకోక అనేక మంది రైతులు రుణమాఫీ నిధుల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న పట్టించుకొని నాధుడే కరువయ్యారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీకి ఎంతమంది అర్హత సాధించారో, సదరు రైతుల వివరాలు, ఖాతాల వివరాలను, ఆధార్ కార్డు వివరాలను నివేదించాలని ఆదేశాలు జారీ చేసిన తక్షణం గణాంకలతో కూడిన వివరాలను పంపడంతో పాటు రైతుల వివరాలను సైతం పూర్తిగా సేకరించి పంపకుండా చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు రైతుల రుణమాఫీ జాబితాలు పంపే సమయంలో బ్యాంకు ఖాతాలు ఒక రకంగా మాఫీ నిధులు జమ అయ్యే సందర్భంలో మరో ఖాతాలు ఉండడంతో మాఫీ నిధులు జమకు నోచుకోక అనేక మంది రైతులవి తిరిగి వెళ్లిపోతున్నాయి. గత 25 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియను ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల అలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో తీవ్ర గందరగోళ వాతావరణమునకు దారి తీస్తుంది. రైతులను ఆదిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,18,036 మంది రైతులకు సుమారుగా 942.14కోట్ల రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. ఇట్టి రుణమాఫీ నిధులు జిల్లా పరిధిలోని 17 బ్యాంకులో పర్యవేక్షణలో రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం 59 వేల 711 మంది రైతులకు గాను 342.54 కోట్ల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగినట్లు, మరో 58,325 మంది రైతులగాను 599.59 కోట్లు నిధులు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉన్నట్లు జిల్లా అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో అత్యధికంగా ఎస్‌బిఐ బ్యాంకు పరిధిలో 34,959 మంది రైతులకు 297.46 కోట్ల నిధులు, ఏపీజీవీబీ బ్యాంకు పరిధిలో 31,464 మంది రైతులకు గాను 247.74 కోట్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో 14535 మంది రైతుల గాను 63.14 కోట్లు, ఆంధ్ర బ్యాంకు పరిధిలో 10,759 మంది రైతుల గాను 91.34 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా పరిధిలో 2317 మంది రైతుల గాను 16.29 కోట్లు, కెనరా బ్యాంకు పరిధిలో 14069 రైతులగాను 128.6 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ పరిధిలో 4958 రైతుల గాను 39.01 కోట్లు, కార్పొరేషన్ బ్యాంక్ నుంచి 937 మంది రైతులకు గాను 7.66 కోట్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం పరిధిలో 19 42 మంది రైతులకు 8. 20 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా 111 మంది రైతుల ఖాతాలు ఇన్ వ్యాలిడిటీ కావడంతో రూ.ఒక కోటి 1లక్ష నిలిచిపోయాయి. అలాగే 680 మంది రైతులకు ఆధార్ కార్డు లేకపోవడంతో 3.92 కోట్లు నిలిచిపోయాయి. పంటల రుణాలు పొంది చనిపోయిన 431 మంది రైతులకు 3ఎం 51 కోట్లు జమ కావాల్సి ఉంది. 516 మంది రైతుల ఖాతాలు ఒపెన్ చేసే సందర్భంగా ఒకే ఆధార్ నెంబర్‌పై నమోదు చేయడంతో అందుకు సంబంధించిన 42.36 కోట్ల నిధులు జమకు నోచుకోకుండా తిరిగి వెళ్లినట్లు సమాచారం. కొందరు రైతులు లోన్ బకాయి ఉండొద్దనే ఉద్దేశంతో డబ్బులు పూర్తిగా కట్టేశారు. ఇలా డబ్బులు కట్టినప్పుడు ఆ లోన్ అకౌంట్ క్లోజ్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఉండగా మీ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు జమ చేశాం అని మెసేజ్ వచ్చింది. దీంతో ఆశగా వెళ్లి బ్యాంకు మేనేజర్‌ను అడిగితే లోన్ అకౌంట్ క్లోజ్ ఉందని, ఫలితంగా వచ్చిన డబ్బులు తిరిగి పోయాయని, వెల్లడిస్తుండడంతో అనేకమంది రైతులు నెత్తి నోరు బదుకుంటున్నారు. కొన్ని బ్యాంకులు రెన్యూవల్ డ్రాఫ్ లోన్ అకౌంట్లను మార్చడం, లోన్ రికవరీ కోసం రైతుల వెంటపడి పైసలు కట్టించుకున్న బ్యాంకులు. మళ్లీ లోన్ ఇచ్చేటప్పుడు పాత అకౌంట్ క్లోజ్ చేసి, కొత్త అకౌంట్ మీద లోన్ ఇవ్వడం, కొంతమంది రైతుల అకౌంట్లు ఇన్ యాక్టివ్ కావడంతో ఈ సమస్య ప్రధానంగా తలెత్తింది. దీంతో డబ్బులు జమకాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా రెన్యూవల్ చేసుకుంటే ఎన్నేండ్లయిన అకౌంట్లు యాక్టివ్‌గా ఉంటాయి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే భరోసాతో చాలా మంది రైతులు రెన్యూవల్ చేసుకునేందుకు ముందుకురాలేదు. ఫలితంగా ఇలాంటి అకౌంట్లన్నీ ఇన్ యాక్టివ్ అయ్యాయి. అలాగే కొన్ని బ్యాంకులు ప్రతి మూడేండ్లకు, కొన్ని ప్రతి ఐదేండ్లకు రెన్యూవల్‌లో చేసిన డ్రాఫ్ట్స్ అకౌంట్లను మారుస్తున్నాయి. రెన్యూవల్ చేసుకునేందుకు వచ్చినా పాత లోన్ అకౌంట్‌ను తప్పనిసరిగా క్లోజ్ చేసుకుని, కొత్త అకౌంట్ ద్వారాలోను తీసుకోవాల్సి వచ్చింది. ఇలా కూడా చాలా మంది అకౌంట్లు క్లోజ్ అయ్యాయి. దీనికి తోడు రైతుబంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, స్వాత్రా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం తొలి విడత మాఫీ చేసిన 25 వేల లోపు రుణాలు పొందిన అనేక మంది రైతుల నిధులు అందక నాలుగేళ్లుగా నిరీక్షణ చేసిన నేటికీ ప్రభుత్వం మాఫీ చేసిన 99వేల 999 రుణాల జాబితాల్లో కూడా పేర్లు గల్లంత కావడంతో లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను జమ చేసే సందర్భంలో సదర్ ఖాతాల్లో క్లోజ్ చేసి ఉండడంతో సంబంధిత రైతులకు రుణమాఫీ నిధులు ఫలానా లోన్ అకౌంట్‌కు జమ చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్లకు సంక్షిప్త సమాచారం ప్రభుత్వం నుంచి వెళ్లినప్పటికీ బాధిత రైతుల ఖాతాల్లో జమ నోచుకోకపోవడంతో బ్యాంకర్ల నిలదీస్తే సరి అయిన సమాధానం చెప్పలేక నీళ్ల నమ్ముతున్నారు.

# అల్లుఅర్జున్‌కు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు రావడం గర్వకారణం

## : చంద్రశేఖర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు రావడం గర్వకారణమని అల్లు అర్జున్ మామ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలోని లక్ష్మీనర్సింహా గార్డెన్స్‌లో కేసీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన అల్లుఅర్జున్ అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సినీ రంగంలో ఎన్టీ రామారావు, నాగేశ్వర్‌రావు, నాగయ్య ఇలాంటి ఎందరో మహానుభావులు ఉన్నప్పటికీ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు 69వ జాతీయ చలన చిత్ర అవార్డు లో భాగంగా జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనం దాన్ని కలిగిస్తున్నారన్నారు. అదే విధంగా కేసీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు స్కూల్ బ్యాగు లు, క్రీడా సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లను అందజేశారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల బిక్షంయాదవ్, రావుల రాంబాబు, భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, ఏ.శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, లింగారెడ్డి, విజయ్, కృష్ణ, ప్రసాద్, హనుమంతు, సంజీవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అంజ య్య, గాలి సైదిరెడ్డి, కంచర్ల సత్యనారాయణరెడ్డి, అగబోయిన వెంకటేశ్వర్లు, పమ్మి లింగారెడ్డి, మజ్జిగ శ్రీనివాస్‌రెడ్డి, మధు, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాలు

**పెద్దవూర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



మండలంలోని బట్టుగూడెం గ్రామంలో శ్రావణమాస బోనాలు తీశారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి మహిళలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూన్‌రెడ్డి రామారెడ్డి, కూన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నక్క నాగిరెడ్డి, శంకం రెడ్డి, రామాంజిరెడ్డి, గాలి గోవింద్‌రెడ్డి, గుంటక కృష్ణారెడ్డి, కూన్‌రెడ్డి శశి ంధ్రి, గాలి లింగారెడ్డి, మంద పిచ్చయ్య, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడితే పోయేది ఏమీదలేదు బానిస సంకేళ్లు తప్ప

## : చినపాక లక్ష్మినారాయణ

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12:** అంగన్‌వాడీల న్యాయమైన హక్కుల కోసం పోరాడితే పోయేదేమీ లేదు అని బానస సంకేళ్లు తప్ప అని సీఐటీయు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ అన్నారు. హాలియాలో అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు నిరవధిక సమ్మె మంగళవారం రెండో రోజుకు హాజ రయ్యారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను నిర్బంధాలకు గురి చేస్తూ వారికి తెలియకుండా సెంటర్లలో తాళాలు పగల కొడుతూ పాలకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఇది ప్రజాస్వామ్యమా గడీల దొర పాలన అర్థం కావట్లేదన్నారు. జీవితాన్ని మొత్తం ప్రజలకు సేవ చేశారని వారి



సేవలను గుర్తించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నా రన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులందరికి కనీస వేతనం 26వేలు అమలు చేయాలని వీరందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీల న్యాయమైన సమ్మె కు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు రమాదేవి, వెంక టేశ్వర్లు, నాయకులు రవీందర్, నాగేశ్వర్, ప్రసాద్, వీరాసింగ్‌లు సంపూర్ణ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, సుగుణ, రజిత, యాద మ్మ, శారద, విజయ, వసుంధర, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

**పెద్దవూర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



మండలంలో యూరియా కొరత లేదని ఎంపిడిఓ రమేష్‌దీన్‌దయాల్ వ్యవసాయ అధికారి సందీప్‌రెడ్డి, విస్తరణాధికారి ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు పడుతుండడంతో రైతులకు ఒకేసారి యూరియా అవసరం అవడంతో కొంత ఇబ్బందులు ఏర్పడు తున్నాయని కాని రైతులందరికి సరిపడా యూరియా అందుబాటులో ఉంద న్నారు. రైతులు ఒకేసారి ఎగబడడంతో కొంత ఇబ్బంది అవుతుం దన్నారు. పెద్దవూరలో ఆగ్రోస్‌రైతు సేవా కేంద్రం, సిరసనగండ్లలో రైతులకు ఎమ్మార్పీకే యూరియాని అందజేస్తున్నామన్నారు. మండలంలోని ఎరువుల దుకాణదారులు ఎవరైనా అధిక ధరలకు అమ్ముతున్నట్లుయితే మాకు తెలియజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# డిండి ప్రాజెక్టులో చేరుతున్న నీరు

**డిండి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

ఎగువన కురుస్తున్న వర్షాలకు డిండి ప్రాజెక్టులోకి 3100 క్యూసెక్కుల వరద ప్రాజెక్టులోకి వస్తుందని ఇరిగేషన్ ఏఈ ఫయాజ్ తెలిపారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నీటిమట్టం 25.5 ఫీట్లకు చేరుకుంది.



# పట్టణాభివృద్దే బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12:** గ్రామాలు, పట్టణాల అభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీలోని 11వ వార్డులో వార్డుకౌన్సిలర్, జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి అహ్వానం మేరకు ఎమ్మెల్సీ సీడీఎఫ్ నిధుల ద్వారా మంజూరై 10 లక్షల రూపాయల వ్యంతో నిర్మించే డ్రైనేజీ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభు త్వం అన్ని వర్గాల అభివృద్ది సంక్షేమమే , పట్టణాల అభివృద్ది లక్ష్యంగా పని చేస్తుందని, పట్టణ ప్రగతి కార్యక్రమంలో అన్ని పట్టణాలు అభివృద్ది పథంలో పయనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, రావుల చినబిక్షం, మున్సిపాల్ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, అన్నెపాక శ్రీను, రావుల రాంబాబు, చెరుపల్లి ముత్యాలు, దొరేపల్లి వెంకటేశ్వర్లు, చల్లా మట్టారెడ్డి, గోనా నరేందర్‌రావు, అబ్దుల్ హలీం, అంజాద్‌ఖాన్, జలీల్, వడ్డే సతీష్‌రెడ్డి, నర్సింహా, సైదులు, శ్రీహరి, కోటపాటి మధుబాబు, జానీ, జిల్లా మహిళా నాయకురాలు గంగాభవాని, రోజారెడ్డి, పుల్లారెడ్డి, ఎల్లయ్య, బండి రమేష్, దుబ్బ శివాజీ, ఆదినారాయణ, రాంబాబు, నారాయణ, దుర్గారావు, జహీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12:** హాలియా మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఉన్న ముత్యాలమ్మ తల్లిని చివరి శ్రావణ మంగళవారం సందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, రావుల చినబిక్షం, వర్ర వెంకట్‌రెడ్డి, కంపాటి గంగాభవాని, రావుల రాంబాబు, వడ్డే సతీష్‌రెడ్డి, దొరేపల్లి వెంకటేశ్వర్లు, ముజాజన శ్రీహరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతానికి గురై రైతు మృతి

**బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం మాదారం గ్రామంలో వ్యవసాయ బావి వద్ద విద్యుత్ మోటార్ ఆన్ చేస్తున్న తరుణంలో కౌలు రైతు పగిడాల గోపాల్‌రెడ్డి మృతి చెందాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మాదారం గ్రామానికి చెందిన పగిడాల గోపాల్‌రెడ్డి 5 ఎకరాల వ్యవసాయ పొలంను కౌలుకు తీసుకున్నాడు. వ్యవసాయ బావి వద్ద మోటార్ వేస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల మాదారం గ్రామంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన వారి సంఖ్య ఐదుగురికి చేరింది.



IN THE COURT HON'BLE I ADDL. DISTRICT JUDGE, SURYAPET DISTRICT, AT: SURYAPET
A.S. No. 27 of 2023

Between:
Ananthula Malleshwari ...Appellant
And
Bathula Swetha, & others ...Respondents

To,
1. **Manikala Sheshikala**, W/o. Jayaram, Aged about 44 years, Occ: Housewife, R/o. H.No.1-2-280, Suryapet town and district (R8)
2. **Algubelly Laxmi**, W/o. Yamuna Reddy, Aged about 46 years, Occ: Housewife, R/o. H.No.1-6-141/18/A, Suryapet town and district (R11)

Please take notice that the above named Appellant has filed the above Appeal suit with AS No.27 of 2023 as per the orders of this Hon'ble Court, issuing this notice by informing the date of hearing and the matter is posted on 20-09-2023 for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 20-09-2023 at 10-30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)

**M/s. GOLI VIPLAV REDDY ADVOCATE,**
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70, 9848283777.
Counsel for the Appellant

IN THE COURT HON'BLE I ADDL. DISTRICT JUDGE, SURYAPET DISTRICT, AT: SURYAPET
I.A. No. 117 of 2023
IN
A.S. No. 27 of 2023

Between:
Ananthula Malleshwari, ...Petitioners/Appellant
And
Bathula Swetha, & others ...Respondents/Respondents

To,
1. **Manikala Sheshikala**, W/o. Jayaram, Aged about 44 years, Occ: Housewife, R/o. H. No. 1-2-280, Suryapet town and district (R8)
2. **Algubelly Laxmi**, W/o. Yamuna Reddy, Aged about 46 years, Occ: Housewife, R/o. H.No.1-6-141/18/A, Suryapet town and district (R11)

Please take notice that the above named Appellant has filed the above Appeal suit with AS No. 27 of 2023 as per the orders of this Hon'ble Court, issuing this notice by informing the date of hearing and the matter is posted on 20-09-2023 for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 20-09-2023 at 10-30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)

**M/s. GOLI VIPLAV REDDY ADVOCATE,**
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70, 9848283777.
Counsel for the Appellant




# రాజకీయ కక్షలో భాగంగానే చంద్రబాబు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

టిడిపి అధినేత చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు బనాయించి రిమాండ్‌కు తరలించడం దురదృష్టకరమని పలువురు టిడిపి నాయకులు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మంగళవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో మాజీ పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి నిర్వహించిన ధర్నాలో వారు మాటా ్లడారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన జగన్ తాను అవినీతి పరుడు కాబట్టే అందరిపై అదే ముద్ర వేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని ఏపీ పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే చంద్రబాబును వ్యక్తిగతంగా దెబ్బతీయాలని జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ రాష్ట్ర నానాయకులు నంబూరు సూర్యం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరావు, ప్రధాన కార్య



దర్శి కొల్లు వెంకటేశ్వరరావు, పిడతల శ్రీనివాసరావు, పిట్టల శోభన్‌బాబు, పల్లపు నాగేశ్వరరావు, సోమపంగు సహదేవ్, రేవంత్‌రెడ్డి, ఏటుకూరు సురేష్, వట్టికూటి సైదయ్యగౌడ్, ముంద్రా రవి, హబీబ్, బాబా, కొత్త రాంబాబు, సజ్జ రామ్మోహన్‌రావు, కొల్లు సత్యనారాయణ, చల్లా బాబు, దామరచర్ల వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతలు చీదెళ్ల కృష్ణమూర్తి, సుబ్బ రత్నమ్మల మనుమరాలు చైత్రశ్రీ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జుకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి



హనుమంతరావు, దాతలు వెంకట సురేష్, లక్ష్మీ చంద్రిక, సాంబశివరావు, ఉమామహేశ్వరి, సతీష్, అన్నపూర్ణ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)



విద్యార్థులు ఓటు హక్కు విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు మందూరు ప్రసాదరావులు అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని తమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నమూనా ఓటింగ్ విధానం నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని, విద్యార్థులు విద్యార్థి దశ ను ండే ప్రజాస్వామ్య విలువలను, ఓటు విలువలను తెలుసు కోవాలన్నారు. ఈ స ందర్భంగా విద్యార్థులు ఎన్నికల అధికారుల మాది రిగా, ఓటర్ల మాదిరిగా వ్యవహరించి ఓట్లు వేసి చైతన్యవంతు లయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కస్నం సాహెబ్, లక్ష్మీ, కృష్ణవేణి, స్వర్ణకుమారి, థామస్‌రెడ్డి, అనీతరమీజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభను చాటాలి

నడిగూడెం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి(ఎస్‌జిఎఫ్) పాఠశాలల క్రీడలను మంగళవారం ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభను చాటాలన్నారు. విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాస రావు, సుబ్రహ్మణ్యం, మిరాజుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంక టేశ్వర్లు, ప్రకాష్, నాగేశ్వరరావు, సరళాదేవి, సునీత, శైలజ, సుధారాణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రిలే నిరహార దీక్ష

నడిగూడెం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

షెడ్యూల్డు కులాల ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో పార ్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ మండల కేంద్రమైన నడిగూడెం లో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఆ సంఘం మండల ఇంచార్జి మోష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టే విషయంలో చొరవ చూపాలన్నారు. లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ రిలే నిరహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

మునగాల, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత ్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం పొందిన మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జాఫర్‌ను మంగళ వారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి. సీతారామరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

మునగాల, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)



ఈ నెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను మాదిగ అన్నారు. ఎమా ర్పీఎస్ వ్యవ స్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించిన రిలే నిరహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పాలకులపై ఒత్తిడి తీసుకువచ్చి ఎస్సీ వర్గీకరణను బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య, మాతంగి ఏసుబాబు,

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆదరణ

నడిగూడెం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)



మండలంలోని రత్నవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు మంగళవారం నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బందారు శోభారాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత ్వ పథకాలకు గ్రామాల్లో ఆదరణ లభిస్తుందన్నారు. పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నా భూమి - నా దేశం కార్యక్రమానికి మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, వీరమ్మ, పుల్లమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మట్టిని సేకరించారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నడిగూడెం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)



మన ఊరు - మన కాంగ్రెస్‌లో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెంలో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయ కులు వందిరి నాగిరెడ్డి ఆధ్వ ర్యంలో మంగళవారం గ్రామ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాగిరెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకుంటే విద్య, వైద్యం, ఉద్యోగాలకు దూరమవుతున్నారన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. మన ఊరు - మన కాంగ్రెస్ కార్యక్రమానికి మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు, జలంధర్, హరి, వెంకన్న, నరేందర్, లక్ష్మి, సైదమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్డీఓకు వినతి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పారిశుద్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ పారిశుద్య వివిధ విభాగాలకు చెందిన కార్మికులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డిఓకు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు బోదుల నర్సింహా, బొంగు రవి, బోదుల నర్సింహా, సర్వెల్లి బుచ్చిరాములు, హమీద్ పాషా తదితరులున్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

ఈ నెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిసి రాజకీయ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో మంగళవారం జరిగిన బిసి సంక్షేమ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు బిల్లు ప్రవేశపెట్టడంలో కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని దేశంలో ఉన్న బిసి ఎమ్మెల్యేలు, ఎంపిలు ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు ఉన్నప్పుడు బిసిలకు ఎందుకు ఇవ్వరన్నారు. బిసి ప్రతినిధులంతా పాలకవర్గాలపై ఒత్తిడి తేవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ప్రవేశపెట్టకపోతే ఆ ందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు వెంకటరమణాచారి, వీరయ్య, నాగమణి, నాగేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రకుమార్‌తోనే అభివృద్ధి సాధ్యం

**..... మండల అధ్యక్షులు తిరుపతయ్య**

*చందంపేట,12సెప్టెంబర్,ప్రభాతవార్త:*

నేరేడుగొమ్ము మండల బిఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపుకోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య అన్నారు. మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ దేవేందర్ నాయక్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కొందరు నాయకులు కచరాజుపల్లి సమావేశంలో తీర్మానం చేశారని అబద్ధపు ప్రచారం చేయడం తగదన్నారు.కచరాజుపల్లి సమావేశంలో ముఖ్య నాయకులు కాదు , కార్యకర్తలు కూడా లేరని కొంతమంది గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసుకుని,మండలం మొత్తం దేవేందర్ నాయక్‌కోసం తీర్మానం చేశారని అనడం సిగ్గుచేటన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు రవీంద్రకుమార్ గెలుపుకోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.నేరేడుగొమ్ము మండలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రవీంద్రకుమార్‌కు అత్యధిక మెజార్టీతో గెలుపిస్తామని అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు.

## ఉపాధ్యాయుల సహాయార్థం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



తన కుమారుడు విద్యనభ్యసిస్తున్న చెర్వుగట్టు గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల సౌకర్యార్థం తన వంతుగా వారికోసం బీరువాను అందజేశారు అక్కెనపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య.విద్యను ప్రోత్సహించడానికి తన వంతు బాధ్యతను నెరవేరుస్తున్నాని ఆయన అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం , అక్కెనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిశె దశరథ, కొమ్ము నర్సింహ్మా, వడ్డేపల్లి నర్సింహ్మా, కొమ్ము వెంకన్న, మండల టీఆర్ఎస్ నాయకులు ఆకవరం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీ వంశీ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మామిడి యాదయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం రాత్రి చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో బోనాల పండుగకు బంధువుల ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఇంటికి వెళ్లి చూసేసరికి ఇంటి తాళాలు తెరచి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇంట్లోని బీరువా పగులగొట్టి అందులో ఉన్న రెండు తులాల బంగారం, కొంత నగదును దొంగలు అపహరించినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 90 వేలకు పైగా ఉంటుందన్నారు. భాదితుడు యాదయ్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇ. రవి పేర్కొన్నారు.

## యూటర్న్‌ల వద్ద విద్యుద్దీపాలు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వినతి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారిపై పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే యూటర్న్, సుర్కంటిగూడెంకు వెళ్లే యూటర్న్‌ల వద్ద డివైడర్ల మధ్యలో విద్యుద్దీపాలు, సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేయాలని రహదారి గుత్తేదారు సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు, వెలిమినేడు - 1 ఎంపిటిసి దేశబోయిన స్వరూప నర్సింహ మంగళవారం విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాత్రి సమయాల్లో యూటర్న్‌ల వద్ద సిగ్నల్స్, విద్యుద్దీపాలు లేకపోవడంతో వాహనాలు కనిపించకపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే రహదారి గుత్తేదారు అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.

## పురుగుల మందు తాగి యువతి మృతి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



మానసిక స్థితి సరిగా లేని ఓ యువతి పురుగుల మందు తాగగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చిట్యాల మండలం నేరడ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నేరడ గ్రామానికి చెందిన మందుగుల ఎల్లయ్య కుమార్తె మందుగుల గీత(22)కు గత కొంత కాలంగా మానసిక స్థితి సరిగా లేక ఇబ్బంది పడుతుంది. పలు ఆసుపత్రులలో వైద్యం అందించినా కూడా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన గీత మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. యువతి తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

## వెంకటాపూర్ గ్రామ శివారులో మృతదేహం లభ్యం

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుంటి పాండు అనే వ్యక్తి గత నెల 7వ తారీఖున ఆదర్శమైన వ్యక్తి కుళ్లిపోయిన పరిస్థితిలో మృతదేహం లభ్యమైనట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుంటి పాండు వయస్సు 44. గత నెల ఏడో తారీఖున ఎవ్వరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు కుటుంబ సభ్యులు బంధువులు ఎక్కడ వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. మంగళవారం రోజున గొల్ల కాపరి గొల్లరని మేపడానికి అడవిలోకి వెళ్ళగా అక్కడ మృతదేహం కనిపించిందని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## దేశ చరిత్రలోనే ప్రతిష్ఠాత్మకం సాయుధ రైతాంగ పోరాటం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



భారతదేశ చరిత్రలోనే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తిరుగులేనిదని సిపిఐఎం జిల్లా కమిటి సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో జరిగిన సిపిఐ ఎం పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని స్మరించుకుంటూ తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 10 నుండి 17 వరకు జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా మండల వ్యాప్తంగా సాయుధ పోరాటంలో పాల్గొన్న మోధులకు సన్మానం, అమరులకు స్థూపాలవద్ద జోహార్లు అర్పిస్తూ 200 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలి నిర్వహించినట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, రేషన్ కార్డు, దళిత బంధు, బిసి బంధు, సవరించి పెన్షన్లు, గృహలక్ష్మి పథకాలు వంటి వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ చేస్తూ స్థానిక తహశిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.మండలంలో జరగబోయే ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు , వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి నర్సింహ్మా, మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, నన్నేసాబ్ , పనసనబోయిన సైదులు, పంగ భిక్షం, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.


## కూలీ పనికి వెళ్ళలేక యువకుడు ఆత్మహత్య

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

జీవనం సాగించడానికి ఆర్ధికంగా మెరుగైన జీవనం సాగించడానికి తమకు చేదోడు వాదోడుగా ఉండాలని , తమ తో పాటు కూలీ పనికి రావాలని తల్లి దండ్రులు తమ కుమారుని కోరగా తను చదువుకుని కూలీ పనులు చేయడానికి ఇష్టం లేక మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపించి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కట్టంగూరు మండలం అయిటిపాముల రంగాదేవి గూడెం గ్రామానికి చెందిన మెండే మధు (24) తన తల్లిదండ్రులు ముంబాయిలో కూలీ పని చేసేవారు, తనను కూడా అక్కడికి రావాలని పిలువగా ముంబయికి వెళ్ళలేక మండల కేంద్రంలోని గ్రీన్ సిటీ వెంచర్‌లో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.విషయం గమనించిన స్థానికులు నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కొరకు హైద్రాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అధిష్ఠానం అవకాశం ఇస్తే పోటీ చేస్తా

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానానికి అధిష్ఠానం అవకాశం ఇస్తే ఎన్నికల బరిలో నిలిచి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో కోమటిరెడ్డి సహకారంతో ముందుకు సాగుతానని చెర్వుగట్టు మాజి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నేతగాని కృష్ణ అన్నారు.మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.రామలింగేశ్వరుని ఆశీర్వాదంతో ప్రజలకు సేవలందిస్తానని అన్నారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయనకు స్వయంగా చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.చెర్వుగట్టు గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గడుసు శశిధర్ రెడ్డి, పునం యాదగిరి, రమేశ్, గాదరి రమేశ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేవేందర్ గౌడ్‌కు బిఆర్ఎస్ టికెట్ ఇవ్వాల్సిందే

## .... ముఖ్యనేతల తీర్మానం

*చందంపేట,12సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

నేరేడుగొమ్మ మండలం కాచరాజుపల్లి గ్రామంలో వడ్త్య దేవేందర్ నాయక్‌కు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆయన మద్దతు దారులు తీర్మానం చేశారు. ఎంపిటిసి బిక్కు నాయక్ బావోజి ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపిపి జాని యాదవ్, రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణలతో కలిసి హాజరై బిక్కునాయక్ బావోజి మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా నాయకుల లో మార్పు జరగాలని,బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు గుర్తింపు రావాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ ప్రస్తుత ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో పార్టీకి ప్రజలలో నష్ట వాటిల్లుతోందన్నారు. రానున్న ఎన్నికల పోటీలలో అభ్యర్థిని మార్చాలని అధిష్టానానికి సూచించారు. పలువురు ముఖ్య నేతలు



మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవేందర్ నాయక్ పేరును పరిశీలించాలని అన్నారు. అభివృద్ధి ప్రణాళికల పట్ల నైపుణ్య కలిగిన దేవేందర్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తే తిరుగులేని ఆధిక్యతతో దేవరకొండ గడ్డమీద గులాబి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.సభకు హాజరైన 3వందలమంది ముఖ్య నేతలు దేవేందర్ నాయక్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఏక గ్రీవంగా తీర్మానం చేశారు. అధిష్టానం పునరాలోచన చేయాలని ,లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశానికి ముందు స్థానిక వెంకటేశ్వర స్వామి దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యాదగిరిరావు, చెరుకు పల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దామోదర్‌రావు, ఎంపిటిసి హన్మంతు రెడ్డి, వీరారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నయ్య,జాను,కంబాల పల్లి మాజి సర్పంచ్ బిక్కు నాయక్,పడమటిపల్లి మాజి సర్పంచ్ ధర్మనాయక్,మాజి సర్పంచ్ కడారి రాములు, తెల్దేవరపల్లి భరత్ కుమార్, బాలునాయక్, చిత్రియాల పాపయ్య, చెన్నయ్య,రాములు, తిరుపతయ్య, మాకట్‌లాల్, హరి, శంకర్, లక్ష్మణ్ నాయక్, యువజన నాయకులు ఎనినల్ల రమేష్, వంశి, చింతకుంట్ల రాకేష్, ఎర్ర రాకేష్, ఆంజనేయులు, మహేష్, నారమోని మహేష్ యాదవ్, శాఖిల్,అనిల్ తదితరు పాల్గొన్నారు.




## విలేకరి కుటుంబానికి ఆర్థిక చేయూత

### ...రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్

*చింతపల్లి,12సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండల వార్త రిపోర్టర్ అలీ తల్లి అస్వస్థతకు గురై హైద్రాబాద్ మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రిలో గత 15 రోజులుగా చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కుర్మేడు గ్రామ సర్పంచ్ రాచకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ మంగళవారం చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారికి విలేకరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చేయుత

*పెద్దవూర, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త:*

విద్యార్థిని, విద్యార్థులకు, నిరుపేదల కుటుంబాలకి బుసిరెడ్డి ఫౌండేషన్ మండలంలోని వెల్మగూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచితంగా విద్యార్థిని, విద్యార్థులకు 105మందికి స్కూల్ బ్యాగుల పంపిణీ కార్య క్రమం చేయడం జరిగింది. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించా లని కొనియాడారు. మీ పాఠశాలలకు ఏ విధమైన సహాయం కావాలన్నా చెప్పండి నేను చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా విస్తృతంంగా పర్యటించి బాధితులను ఆదుకునేందుకు నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. రానున్న కాలంలో నేను ఏపార్టీ తరపున పోటీ చేసిన ఆదరించాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఆ గ్రామంలోని స్వాతి అనే విద్యార్థిని అకస్మాత్తుగా స్పృహతప్పి పడిపోవడం వలన కాలికి దెబ్బ తగిలిందని గుర్తించిన బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు స్వాతికి బుసిరెడ్డి ఫౌండేషన్ తరపున బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆడెపు నాగార్జున, తిరుమలగిరిసాగర్ మండలం



వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు జనార్ధన్‌రెడ్డి, వివియస్ ప్రసాద్, వంగాల భాస్కర్‌రెడ్డి, ఇస్రం లింగస్వామి, రమేష్‌చారి, దగ్గడ్ బాలునాయక్, కుంభం శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాతనబోయిన కోటయ్య, ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, మహేష్, అబ్దుల్ కరీం, గంగయ్య, గాలి నరేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అనుముల కోటేష్, శివానందరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు జగదీష్, యశ్వంత్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మేడులో రేణుక ఎల్లమ్మ బోనాలు

*చింతపల్లి,12సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామొంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో ప్రజలు ఉపవాసాలతో నియమ నిష్టలతో రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుర్మేడు గ్రామ సర్పంచ్ రాచకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. సకాలంలో వర్షాలుసమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, కుర్మేడు గ్రామ ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, కుర్మేడు గ్రామ ఉప సర్పంచ్ పెంటమల్ల జంగయ్య, పగడాల శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: రమావత్ రమేష్ నాయక్

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సమాజ్‌పార్టీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులకు గురి అవుతూ నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, ప్రతి ఒక్కరూ కూడా సమ్మెలు, ధర్నాలు చేసేటు వంటి పరిస్థితి ఏర్పడిందని, ఇవాళ మన అంగన్వాడీ కేంద్రాలలో ఆయాలు ఉదయం నుంచి సాయంత్రం దాకా చంటిపిల్లలను సొంత బిడ్డల వలె వారి ఆలనాపాలనా చూసుకుంటూ తండాలలో, గూడెంలలో గ్రామాలలో తల్లులు, కూలీలకు పోతే వాళ్ల బిడ్డలను తమ బిడ్డలుగా భావించి సాగుతున్నటువంటి వారి పరిస్థితి ఎలా దయనీయంగా ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీ ఆయాలకు టీచర్లకు కనీస వేతనం వెంటనే చెల్లించాలని అట్లనే వారికి ప్రమాద బీమా కూడా చెల్లించాలని, లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ వారి తరపున భారీ ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తాదని తెలియజేస్తూ ప్రభుత్వం వెంటనే అంగన్వాడీలను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలి. వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బాలునాయక్, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు గార యాదగిరి, పెద్ద అడిశర్లపల్లి మండల అధ్యక్షులు ధర్మాపురం శ్రీనివాస్, స్వామినాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపనులపై గ్రామ సభ

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈసమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ఆడిటింగ్‌ను గ్రామపంచాయితీ ఆవరణలో చర్చించారు. సమావేశంలో డిఆర్‌పి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనుల గురించి చర్చించారు. గత సంవత్సరం చేసినటువంటి ఉపాధి హామీ పనులపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి చెనగోని శివగౌడ్, ఈసి రాజు, ఎపిఓ రామచంద్రయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్, ఈవో వీరబాబు, పంచాయితీ సెక్రటరీ సరస్వతి, వార్డు సభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన దైద రవీందర్

*కట్టంగూర్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త*



మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి చెరుకు సైదులు మంజుల దంపతుల కుమారులు శివాన్స్,దేవాన్స్‌ల జన్మదిన వేడుకల్లో నకిరేకల్ నియోజకవర్గ కా ంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, కేతేపల్లి పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కేతేపల్లి ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్ , మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, డిసిసి కార్యదర్శి మాద లింగస్వామి, బొల్లేపల్లి ఎంపిటిసి వల్లపు శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, మాజీ ఎంపిటిసి చింత వెంకట్ నర్సు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి స్వామి, యర్కల లక్ష్మీనారాయణగౌడ్, కొంపెల్లి యాదయ్య, తిరుమల్‌రెడ్డి, వార్డు సభ్యులు కాపుగంటి గోపి,ఊట్కూరు శ్రీను, పొడిచేటి శ్రీకాంత్, బండారు ఆనంద్,చెరుకు రామన్న,అయితగోని మల్లికార్జున్, పొడిచేటి లింగరాజు, అయితగోని రాజు,సంపత్,గణేష్,చిత్తూలూరి రాజు,గోగు రవి, బొల్లేపల్లి ఉపేం దర్, మునుగోటి వెంకన్న,నిమ్మనగోటి సాయి, గాదగోని శంకర్, శిగ మధు, రెడ్డిపల్లి రాజు,గుండు రామారావు, మునుగోటి నరేష్, చెరుకు నాగ రాజు, లక్ష్మినారి , గద్దపాటి రమేష్, కొండి దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు .

# రెండవ రోజు కొనసాగిన అంగన్‌వాడి టీచర్ల సమ్మె

## ప్రభుత్వం దౌర్జన్యంగా అంగన్‌వాడి సెంటర్‌లు తెరవడం సరైంది కాదు



*నకిరేకల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*

అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరింది. నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ పాటలు పాడుతూ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్‌చేవారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్ప సమ్మెకు పిఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మద్దతు తెలిపి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి తీసుకోనటువంటి రూ.4.64లక్షల వేతనం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకుంటున్నాడని, అంగన్‌వాడి టీచర్లు రూ.13వేలతో జీవనం ఎలా సాగిస్తారని ప్రశ్నించారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడి టీచర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు పొడిశెట్టి నాగమణి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడి టీచర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా దౌర్జన్యంగా అధికారులతో అంగన్‌వాడి సెంటర్‌లను తెరిపించడం సరైంది కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల సమస్యలపై మాట్లాడేందుకు పిలిపించి సమస్యలు విన్న తరువాత నేటి వరకు ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు సౌకర్యం కల్పించాలని, వయో పరిమితి 58 నుండి 60 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మె ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ ధనమ్మ, గౌరి, లక్ష్మి, శోభారాణి, సరిత, అండాలు, లుర్ధుమేరి, లలిత, జయమ్మ, అరుణ, సుమిత్ర, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.




## బాబాసాహెబ్‌గూడెంలో పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించిన దైద రవీందర్

*నకిరేకల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టిన బైబై కేసిఆర్ బైబై బిఆర్ఎస్ పేరుతో చేపట్టిన తిరగడబడదాం తరిమి కొడదాం పోస్టు కార్డుల ఉద్యమాన్ని నకిరేకల్‌లోని బాబాసాహెబ్‌గూడెంలో మంగళవారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రజలను నమ్మించి చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ పోస్టు కార్డులపై ముద్రించి ప్రగతి భవన్‌కు పంపే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, యూసుఫ్, మజీద్, రాజశేఖర్, సతీష్, నక్షత్, ప్రసాద్, సైదులు,నాగరాజు, శ్రీలత, ప్రియాంక, యాదమ్మ, సంధ్య తదితరులు ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని వివిధ కళాశాలలో ఎఐఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు 16లక్షలమందిపైగా ప్రభుత్వం చెల్లించే ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను అందించకపోవడంతో అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అనేక కొత్త హామీలనిస్తూ ప్రజలను మభ్యపెడుతుందని, విద్యార్థులను పట్టించుకోవడం లేదని, విద్యార్థి సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. విద్యాసంస్థల్లో కనీస వసతులు, ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీచేకుండా విద్యాసంస్థలను మూసివేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని నెలల తరబడి కాస్మోటిక్ చార్జీలు చెల్లించడం లేదని అన్నారు. గురుకులా లలో విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్, గురుకుల విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులను భర్తీచేయాలని, ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, కోశాధి. కారి వట్టెపు శివకమార్, సహాయ కార్యదర్శి ఎనిమల సాయి, నాయకులు ఆంజనేయులు, పవన్, మధు, నాగరాజు, అరవింద్ పాల్గొన్నారు.

## తిరగబదుదాం తరిమికొదడాం కార్యక్రమ కరపత్రాల ఆవిష్కరణ

*కేతేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం సందీప్‌దాబా దగ్గర కెసిఆర్ మోడీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతి ఒక్కరు పోస్టు కార్డు ద్వారా నిరసన తెలియజేసే తిరగబడుదాం తరిమి కొదదాం అనే కార్యక్రమంకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకంపసాటి శ్రీనివాస్‌యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ బొల్ల వెంకట్‌రెడ్డి, ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, మాజీజెడ్పిటిసి జతంగి వెంకట్ నర్సు, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి,కోట పుల్లయ్య, పిఎసిఎస్ డైరక్టర్ సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్, గ్రామ శాఖల అధ్యక్షులు గుర్రం సైదిరెడ్డి, కొత్తపేట నుండి సిహెచ్ శేఖర్, నగేష్, కాసనగోడు నుండి కుంచం మహేష్, కొప్పోలు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కొండమల్లేపల్లిలో జరిగిన అంగన్వాడీల రెండవ రోజు సమ్మె సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా రాష్ట్రంలో సమ్మెచేస్తున్న చర్చలు జరపకుండా ఐసిడిఎస్ కమిషనర్, ప్రభుత్వం అంగన్వాడీలపై ఒత్తిడితెస్తూ జిల్లాలో పిడిలను,సిడిపిఓల నుంచి ఒత్తిడి చేపిస్తున్నారని ఆరోపించారు. గత 48ఏళ్లుగా ఐసిడిఎస్‌లో గౌరవ వేతనం పేరుతో వెట్టిచాకిరి చేపిస్తూ మహిళల శ్రమ దోపిడీ పాలకులు చేస్తున్నారన్నారు. భద్రతలేని బతుకులు, చాలీచాలని వేతనంతో ఇంకా ఎన్ని ఏళ్ల పనిచేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం చర్చటు జరిపి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవెంకటయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ, ప్రాజెక్టు నాయకులు విజయలక్ష్మీ, పద్మ, బూడి జ్యోతి, రాధిక, కళ్యాణి, నిర్మల, సులోచన, అనిత, అరుంధతి, నారాయణమ్మ, కమలమ్మ, వెంకటమ్మ, మంగి, అంజలి, సుజాత, రజిత, జయంతి, పరిపూర్ణ, అలివేలు, కవిత, ధనమ్మ, కీర్తి, బుజ్జి, ఉమ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

*మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



ప్రొహిబిడేట్ తొలగించి రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులు కొత్త రుణాలు తీసుకొనుటకు ప్రొహిబిడేట్ అని చూపిస్తున్న కారణంగా రైతులు కొత్త రుణాలు తీసుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. వెంటనే ప్రొహిబిడేట్ తొలగించి రుణాలు ఇవ్వాలన్నారు. యూరియా రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు చంద్రయ్య, కార్యదర్శి స్టాలిన్‌రెడ్డి, ఎస్‌కె సైదా, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, గడ్డం వినోద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*డిండి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

డిండి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాద్యాయ దినోత్సవం పురష్కరించుకొని మండల విద్యాధికారి సామ్యనాయక్ అద్యక్షతన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో ఎంపిపి సునితాజనార్ధన్ రావు, ఎంపిడిఓ గిరిబాబు బీరప్ప,ఎంపిటిసిలు రాధిక కృష్ణ, బుషిపాక వెంకటయ్య, సీనియర్ ఉపాద్యాయులు . రాం రెడ్డి, రాజేందర్ రెడ్డి, . సత్యనారాయణ, పల్లె వెంకటయ్య, శ్రీనివాసులు, రామారావు, సైదులు తదితరుల చేత 40 మంది ఉపాద్యాయులకు సన్మానం చేశారు.



# సింగిల్ విండో కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



ఎరువుల లభ్యతపై రైతులతో మాట్లాడిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: శాలిగౌరారం మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయంను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. సింగిల్ విండో ద్వారా ఎరువులు తీసుకువెళుతున్న రైతులతో జిల్లా కలెక్టర్ యూరియా, ఎరువుల పంపిణీ ఉందా, ఏపంటలు వేశారు, పంటలకు ఎంత రేటుకు అమ్ముతున్నారు. ఎరువులు సరిపడా పంపిణీ ఉందా, ఏ పంటలు వేశారు,పంటలకు ఎరువు ఏవిధంగా వినియోగిస్తున్నారు పంట వచ్చిన తర్వాత ధాన్యం ఎక్కడ విక్రయిస్తున్నారు.పలు విషయాలు కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎరువుల కొరత లేదని, ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఎంఎస్‌పికి విక్రయిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎరువులు మోతాదుకు మించి వాడవద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట పిఏసిఎస్ సిఈఓ నిమ్మల ఆంజనేయులు, జెడ్పిటిసి రనీల, ఎంపిటిసి జోగు సైదమ్మ, మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి,తహశీల్దార్ పాల్‌సింగ్,ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యతపై సృజనాత్మక పోటీలను నిర్వహించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్







ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: రానున్న ఎన్నికలలో ఓటు,దాని ప్రాధాన్యతపై యువతకు చైతన్యం కలిగించేందుకు సృజనాత్మక పోటీలను నిర్వహించాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్‌లు, స్వీప్ నోడల్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరుగా నమోదు ఓటు హక్కు వినియోగంపై యువత భాగస్వామ్యం పెంపొందించేందుకు ఎన్నికల కమీషన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని ఆయన అన్నారు. భవిష్యత్తు ఓటర్లు నూతన ఓటర్లుగా ఉన్న యువత ప్రజాస్వామిక ఎన్నికల విధానం ఆవశ్యకతపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి కళాశాలలో ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు తమ విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు ఈఎల్‌సి లను ఏర్పాటు చేయాలని సూచించారు. అందులో భాగంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ పోటీలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఉంటాయని ఆయన వివరించారు. ప్రదర్శన జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిగా రూ. 10వేలు, రెండవ బహుమతిగా రూ.8వేలు, మూడో బహుమతిగా రూ.5వేలతో పాటు ప్రశంసా పత్రంను అందజేస్తామని తెలిపారు. కవిత్వం, పాటల రచన, మొదటి బహుమతి రూ.5వేలు,రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.3వేలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నిర్దేశం ఎన్నికల అవగామన పై క్రియా థాన్ పేరిట పోస్టర్, వీడియో మేకింగ్, ఒక్క నిమిషం నిడివి గల తయారు చేసినందుకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమమైన వాటికి మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో యువనతు ఓటర్లను చైతన్యపరిచేందుకు జాతీయ కబడ్డి క్రీడాకారినికుమారి నౌషన్, ప్రముఖ కవి, రచయిత రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుంకిరెడ్డినారాయణరెడ్డిలను ప్రచారకర్తలుగా నియమించినట్లు ఆయన తెలిపారు.ఈసమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ప్రచారకర్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సాంస్కృతిక సారథి కళాకారులతో సమావేశం

ఎన్నికల ఓటు హక్కు ప్రాధాన్యతపై నైతిక ఓటింగ్‌పై యువత, ఓటర్లను చైతన్యం చేసేందుకు తమ ఆటపాట ద్వారా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని జెడ్పి సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం విసిహాల్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పాటలు రాయడం, పాడడం ద్వారా ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచేలా కళాశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ శ్రీనివాస్,ప్రముఖ కవి రచయిత సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డిఆర్‌డిఓ,డిపిఎం అరుణ్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో ఏపూరు గ్రామపంచాయతీ అద్భుతం

## యుపి పంచాయితీరాజ్‌శాఖ అధికారుల ప్రశంసలు



ప్రభాతవార్త, సూర్యాపేట : అభివృద్ధి, సంక్షేమంలో ఆత్మకూరు(ఎస్) మండలంలోని ఏపూరు గ్రామం అద్భుత ప్రగతి సాధించిందని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ అధికారులు ప్రశంసించారు. మంగళవారం గ్రామాన్ని సందర్శించి పలు పథకాలను పరిశీలించారు. స్వయం సమృద్ధిలో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జాతీయ స్థాయిలో గ్రామానికి అవార్డు రావడానికి కృషి చేసిన పాలకవర్గాన్ని అభినందంచారు. అవార్డు పొందేందుకు చేసిన కృషిని సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మహిళల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు స్వయం సమృద్ధి సాధించేందుకు తీసుకున్న చర్యలను అధికారులకు వివరించారు. సంతులిత గ్రామీణాభివృద్ధిలో భాగంగా మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంభన, మహిళల ఆరోగ్యం, రాజకీయ అవగాహన తదితర కార్యక్రమాల్లో అవకాశం కల్పించామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలించి భేషుగ్గా ఉన్నాయన్నారు. మహిళా పార్కు, అంగన్‌వాడీ కేంద్రం, మహిళా వ్యాయామశాల, చిల్డ్రన్స్ పార్కు, హెల్త్ సబ్‌సెంటర్, వైకుంఠదామం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. హరితహారంలో భాగంగా ఒక్కొక్క ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయడాన్ని తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పథకాల అమలుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఏపూరు బతుకమ్మ ఘాట్‌లో బృంద సభ్యులు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.



అనంతరం బతుకమ్మలను నీటిలో వదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సురేష్, జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, డిడబ్ల్యువో జ్యోతి పద్మ, రీజనల్ పంచాయితీ అధికారి సాంబిరెడ్డి, ఎంపిడివో మల్సూరునాయక్, సర్పంచ్ సానబోయిన రజిత, ఎంపివో సుధాకర్, పంచాయితీ కార్యదర్శి ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సంపద వనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మండలంలోని సంపద వనాలను మంగళవారం జిల్లా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర ్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 256 ఎకరాల్లో 115 బ్లాక్‌లలో సంపద వనాలు ఏర్పాటు చేస్తున్నామని, అదే విధంగా మునగాలలో 34 ఎకరాల్లో సంపద వనాలను ఏర్పాటు చేసు_్తన్నామని తెలిపారు. మ ండలంలో సంపద వనాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని తహసీల్దార్, ఎంపిడివోలను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్వేయర్ సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి ఉన్నారు.

# ఎంఆర్‌పి ధరలకే యూరియాను విక్రయించాలి

–మిర్యాలగూడ వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్




మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : ఎంఆర్‌పి ధరలకే యూరియాను విక్రయించాలని, వరి పంటలకు అవసరమైన యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని అన్నారం, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉందని, ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫర్టిలైజర్ షాపు యాజమానులు రైతులకు ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్‌గా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు.ఆమె వెంట ఎఇఓ రమేష్, షషీలున్నారు.

# తప్పిపోయిన వృద్ధురాలిని.. అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు



మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మతిస్థిమితం సక్రమంగా లేక తప్పిపోయి వచ్చిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించి ట్రాఫిక్ పోలీసులు అందరి మన్ననలు పొందిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. కేతేపల్లి మండలం కొండకిందిగూడెం గ్రామానికి చెందిన పాల్వాయి కిష్ణమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలి ఇంటి నుండి తప్పిపోయి మంగళవారం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట తచ్చాడుతుండగా గమనిచిన పోలీస్ సిబ్బంది కోడిరెక్క కిరణ్‌కుమార్, సుధీర్‌లు ఆమె సమాచారం ఆరా తీసి కుటుంబ సభ్యులకు పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐ మోహన్‌బాబు ఆదేశాలతో వృద్ధురాలిని వారికి అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు, పలువురు ట్రాఫిక్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# రైతులు నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి



**త్రిపురారం,12సెప్టెంబర్,ప్రభాతవార్త:**
రైతులు వరిసాగులో నీటి యాజమాన్యపద్ధతులు పాటించి,వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని కోర్‌కార్బన్ సప్లైయిడ్ రైస్ ప్రొడక్ట్స్ మిర్యాలగూడ క్లస్టర్ సూపర్వైజర్ లింగస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిగూడెంలో తడి,పొడి వ్యవసాయ పద్దతుల్లో భాగంగా బార్లీ పొలంలలో నీటి యాజమాన్య పద్ధతులు,నీటి విలువలు, మొక్కల సంరక్షణ, తెగుళ్ల నియంత్రణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో రైతులు పాటించాల్సి వాటిపై పలు సూచనలు చేశారు.ఆరుతడి పద్ధతిని పాటించి వానాకాలం, యాసంగిలో వరిపొలంలో పైపులుపెట్టి జిపిఎస్ పద్ధతిలోపైపులు నీరు తగ్గిన తరువాతనే మళ్లీ నీళ్లపెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాల్తి శ్రీనివాస్ సంస్థ ప్రతినిధి ప్రభాకర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి



**త్రిపురారం,12సెప్టెంబర్,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి ప్రజలు అధికారమిస్తే అన్ని వర్గాల సంక్షేమం కొరకు పలు ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతుందని ,వాటిపై విస్తృత ప్రచారం చేపట్టాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలదే అని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే రైతు,నిరుద్యోగ డిక్లరేషన్, బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ,500ల రూపాయలకే గ్యాస్,2లక్షల రూపాయల రుణమాఫీ, తదితర పథకాల అమలుపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిబి రవి, జిల్లా సామాజిక మాధ్యమం సమన్వయకర్త అనుమలు జైకృష్ణ,పండు,సింగం శంకర్ వేణు, బాలు, సైదులు, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభచూపాలి



**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**
ఇటీవల శ్రీదర్శిని కళైకడమ్-చైన్నై వారు నిర్వహించిన జాతీయస్థాయి చిల్డ్రన్‌అర్ట్ పోటీల్లో విద్యార్థులు జి.వరణ్యారెడ్డి(4వ), బి.అధిత్యరాం(6వ)లు వేసిన చిత్రాలకు బెస్ట్ ప్రెజెంటేషన్ అవార్డ్స్, కె.లిఖిత(8వ), పాండ్యాస్ అవార్డ్, పి.అధ్య(3వ) పల్లవాస్ అవార్డులు గెలుచుకున్నారు. కె.మాన్వితారెడ్డి, జి.నిహాన్, జి.విధుర్, పి.అర్య,అర్.శ్రీయాన్, కె.తేజశ్రీ,శ్రీనిక్‌సాయి, బి.ఉజ్వల, ఎన్.తులసీరామ్‌లు మెరిట్ అవార్డ్స్ గెలుచుకున్నట్లు చిత్రకారుడు, డ్రాయింగ్ మాస్టర్ ఇనుగుర్తి విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక మిర్యాలగూడ ఎంపిడిఓ కార్యాలయంలో విజేలనుద్దేశించి మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ చదువుతో పాటు, అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలని, తల్లిదండ్రుల అశ్రయాలను వెరవేర్చాలని, ఉన్నత శిఖరాలను అధిరోపించాలన్నారు. ప్రతిభచూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ బాధ్యతలు మరొకరికి అప్పగింత



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**
అంగన్‌వాడీ కేంద్రాలు అగకుండా నడవాలన్న ఉన్నతాధికారుల అదేశాలతో..తాళాలు పగలగొట్టి..వేరే వారికి బాధ్యతలు అప్పగిస్తామని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు సెక్టార్ పరిధిలోని 1వ అంగన్‌వాడీ కేంద్రాన్ని రిసోర్స్‌పర్సన్ సౌజన్యకు అప్పగించారు. తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ అధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలన్నీ మూతపడిపోయాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు రంగంలోకి దిగిన ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ అదేశాను మేరకు సిడిపిఓ మమత, టిఎంసి బక్కయ్య, సిఓలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారిలు, సూపర్‌వైజర్ లీలాకుమారి, డేటా ఎంట్రీ అపరేషర్ రమేష్‌లు ఎన్ఎస్‌పి క్యాంపులోని అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టి కేంద్రం నిర్వహణ బాధ్యతలను అర్‌పి సౌజన్యకు అప్పగించారు. మిగిలిన అన్ని సెంటర్లలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు అమె తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలను చైతన్యం చేయండి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విదంగా ప్రతి కార్యకర్త కష్టపడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులకు, బూత్ ఏజెంట్లకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతీ ఓటర్‌లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న వాటి గురించి వివరంగా వివరింపజేయాలని, అలాగే గత 9 సంవత్సరాల కాలం నుండి ఈ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, సైదాపురం సర్పంచ్ బీర్ల శంకర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బందారపు భిక్షపతి, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్; కాచారం ఎంపీటీసీ ఎడ్ల రాంరెడ్డి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, నమిలే రామ్‌చందర్, గుండు నర్సింహా, గుడ్ల నరేష్‌కుమార్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు, బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.






# మాసాయిపేటలో హోంగార్డ్ సంతోష్ మృతి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
యాదగిరిగుట్ట పోలీసు హోం గార్డ్ బుడిగె సంతోష్‌గౌడ్(38) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందిన ఘటన మా సాయిపేటలో చోటుచే సుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేటకు చెందిన బుడిగె సంతోష్‌గౌడ్ (38) గత కొంతకాలంగా అనార్యోంతో బాదపడుతున్నాడు. ఇంటి దగ్గరే ఉండి చికిత్స పొందుతున్న క్రమంలో వారం క్రితం అతని అమ్మ చనిపోయింది. దీంతో అతని ఆరోగ్యం మరింత క్షీణించడంతో మంగళవారం ఉదయం మతిచెందాడు. వారం రోజుల వ్యవధిలో తల్లీకొడుకు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోధనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. అశ్రునయనాల మధ్య మధ్యాహ్నం హోం గార్డ్ సంతోష్ అంత్యక్రియలు జరిగాయి.



**-డిపార్టుమెంట్, హోంగార్డులు, మిత్రులు ఆర్థిక సహాయం**

హోంగార్డు బుడిగే సంతోష్‌గౌడ్ చనిపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి పోలీసు డిపార్టుమెంట్ తరుపున ఏఆర్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, ఆశోక్‌కుమార్ కలిసి కుటుంబసభ్యులకు రూ.1,04,300లు ఆర్థిక సహాయం చేశారు.

# మోత్కూరు మేరు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మోత్కూరు, ప్రభాతవార్త ::**
మేరు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణలో గురువారం మోత్కూరు మండల మేరు సంఘం నూతన కమిటీ ఎన్నికున్నారు. అధ్యక్షుడిగా పోల్కం శేషయ్య, ఉపాధ్యక్షుడిగా పోల్కం శివ, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట్ల రాము, కోశాధికారిగా తాడూరి వేణు, కార్యదర్శిగా తాడూరి నరేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ .. మోత్కూరులోని మేర కులస్తుల సమస్యల పరిష్కారానికి మండల కమిటీ అహర్నిశలు పనిచేయాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు అన్ని వేళలా సహకరిస్తుందన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న నమిల మహేందర్ గౌడ్

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం పుట్టేగూడెం, కొండేటి చెరవు,జాల, పాము కుంట



గ్రామాలలో మంగళవారం ఏఐసీసీ, టీపీసీసీ, డిసిసి ఆధ్వర్యంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జీ బీర్ల ఐలయ్య ఆదేశాలమేరకు బూత్ ఏజెంట్ కమిటీని వేసి ఇంటింటికి ఓటర్ లిస్టు పరిశీల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, జిల్లా ఎస్టి అధ్యక్షులు రాంజీ నాయక్, నరసింహా నాయక్, మన్య నాయక్ హీరాలాల్ రంగ నరేష్ బత్తిని, పాండు రంగ, పాండు స్వరణ్ రామ్చందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీపతి ఉచ్చందత నరేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్‌వాడీ టీచర్లు మ ంగళవారం మండల కేంద్రంలో రెండవ రోజు సమ్మెలో భాగంగానే మండల ంలోని అధికారులు ఎన్ని నిర్బంధాలు విధించి, బెదిరింపులు చేసి సూపర్‌వైజర్స్ తో సెంటర్స్ విజిటింగ్ పెట్టినా సమ్మె ఆపేది లేదని, మండలంలో 100 మంది అంగన్‌వాడీ టీచర్స్ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడివోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ మాట్లాడుతూ పని ఒత్తిడితో, అధికారుల ఒత్తిడితో 15 రకాల రిజిస్టర్లు మెయింటెన్స్ చేస్తూ ప్రభుత్వ కార్యకలాపాలు చేస్తున్న అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, సెంటర్ అద్దెలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె విచారం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్స్‌కు రూ. 5 లక్షలు ప్రమాద భీమా సౌకర్యం కల్పి ంచాలన్నారు. 2017 నుండి టిఎ, డిఎ ఇంక్రిమెంట్లు, ఇంచార్జి అలవెన్సు బకాయిలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని నాయకులు తెలిపారు.



# రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన భజన బృందం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

మండలంలోని దూపహాడ్ భజన బృందానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలం నందు శ్రీరాముని జన్మ నక్షత్రం సందర్భంగా భద్రాచలంలో నిర్వహించిన భజన పోటీలలో గ్రామానికి చెందిన భజన బృందానికి ప్రథమ గుర్తింపు లభించిందని తెలంగాణ రాష్ట్రంలో భజన మండలి ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మాన్యపు సిద్దేశ్వర్ తెలిపారు. గ్రామ భజన బృందం వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో భజన కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నదని తెలిపారు. ఆధ్యాత్మికతతో బృందంగా ఏర్పడి గ్రామ దేవాలయాల్లో భజనలనుఎ రెండు సంవత్సరాల నుండి చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని వీరిని గ్రామ భజన మండలి ఎంపిక చేయడమైనదని భద్రాచలం దేవాలయం నుండి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాందాటి రాజు, గండె లక్ష్మయ్య, కీత సరోజనమ్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, సావిత్రమ్మ, లింగమ్మ, రాజేశ్వరి, శోభ, పద్మ, రంగమ్మ, వినోద్, అనిత, ధనమ్మ, దుర్గమ్మ, విజయ, కాంతమ్మ, రాంబాయమ్మ, వెంకటయ్య, నారాయణ, లక్ష్మమ్మ, నాగమ్మ, సరోజనమ్మ, సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్యదర్శి, సర్పంచ్, విబికెపై చర్యలు తీసుకోవాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని నారాయణగూడెం(ఉమ్మడి) గ్రామంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్, అదేవిధంగా మహిళా సంఘాల పొదుపు ఖాతాలకు సంబంధించి లోన్లను బ్యాంకులో జమ చేయని కారణంగా వివోఏపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం సంబంధిత అధికారులైన సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం అజయ్‌నాయక్, ఎంపిడివో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ వహీదాబేగంకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల సమాచార హక్కు చట్ట ం ద్వారా గ్రామానికి వచ్చిన నిధుల వివరాలను సేకరించడం జరిగిందని అందులో సర్పంచ్, కార్యదర్శి అవకతవకలకు పాల్పడ్డాని, అదే విధంగా గ్రామానికి చెందిన వివోఏ పొదుపు డబ్బులను వసూలు చేసి బ్యాంకులో జమ చేయకుండా వాడుకున్నారని ఆరోపించారు. వెంటనే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మచ్చ నాగయ్య, ఆకారపు సైదులు, నక్క సందీప్, నకిరేకంటి మధు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలి

మోతె,12సెప్టెంబర్,(ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలని అసిస్టెంట్ డైరెక్టర్ టిఎస్‌ఎఫ్‌ఏహైద్రాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం.రామ్మోహన్ రావు తెలిపారు.మంగళవారం మండల పరిధిలోని రాఘవపురం స్టేజి వద్ద గల దుశర్ల సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రాన్ని స్టడీ టూర్‌లో భాగంగా తెలంగాణ ఫారెస్ట్ అకాడమిలో శిక్షణ పొందుతున్న 35మంది బీట్ ఆఫీసర్లు సందర్శించారు.సత్యనారాయణ తన 70 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో చెట్లను పెంచి అడవిగా మార్చడం గొప్ప విషయం అన్నారు. అడవిలో ఎన్నో పశు పక్షాదులు జీవిస్తున్నాయని పేర్కొన్నారు. చిట్టి అడవిలో ఏ మొక్కలు పెం చుతున్నారో సత్యనారా యణను అడిగి తెలు సుకు న్నారు. మొక్కలు పెంచి పలువురికి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలన్నారు.



# దశాబ్ది సంపద వనాల ఏర్పాట్లలో వేగం పెంచి 15 తేది కల్లా పూర్తి చేయాలి

(ప్రభాతవార్త సూర్యాపేట

జిల్లాలో దశాబ్ది వనాల ఏర్పాటులో వేగం పెంచి ఈనెల 15వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మకూరు యస్, చివ్వేంల, గరిడేపల్లి, అర్వపల్లి, మునగాల, నాగారం నడిగూడెం, నేరేడుచర్ల, పెన్ పహాడ్, సూర్యాపేట,తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లో దాదాపు 187 ఎకరాలలో 115 బ్లాక్ లను ఏర్పాటు చేశామని అన్నారు. దశాబ్ది సంపద వనాల ఏర్పాటులో నిబద్ధత తో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. మండలాలోని బ్లాక్ లలో 76076 సంపద వనాల మొక్కలు నాటే లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 24779 మొక్కలు నాటమని , అలాగే ఫెన్సింగ్ పూర్తి లో భాగంగా 68 కిగాను 29 పూర్తి చేశాని,18 పనులు పురోగతిలో ఉన్నాయని మిగిలిన వాటిలో కూడా త్వరగా ఫెన్సింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 18 బ్లాక్స్ లలో గేట్లను పూర్తి అయినవని ,22 బ్లాక్స్ లలో మొక్కలు నాటడం పూర్తి అయిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 42 ఎకరాలలో సంపద వనాల మొక్కలు నాటడం జరిగిందని మిగిలిన వాటిలో ఈ నెల 15 కన్నా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

# ద్విచక్రవాహనం అదుపు తప్పి బాలుడు మృతి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

ద్విచక్రవాహనాన్ని అతివేగంగా నడుపుతున్న బాలుడు రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనా ్నరం (బ్రిడ్జి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం పొట్లపహాడ్ గ్రామానికి చెందిన చిట్యాల రఘు(17) సూర్యాపేటలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువు తున్నాడు. గ్రామం నుండి అన్నారం బ్రిడ్జి వైపు వెళ్తుండగా గ్రామ శివారులోని మూలమలుపు వద్ద వాహనాన్ని అదుపు చేయలేక ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.



# ధనియాకుల లక్ష్మమ్మ ఆశయసాధన కోసం కృషి చేయాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

సీపీఎం సీనియర్ నాయకురాలు, అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. మంగళవారం అన్నారం గ్రామంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడారు. అన్నారం గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తున్న క్రమంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన యోధురాలు లక్ష్మమ్మ అని అన్నారు. సీపీఎం నాయకురాలిగా మహిళా సమస్యలపై, దళితుల సమస్యలపై నిరంతరం పోరాడిందన్నారు. అనేక నిర్బంధాలను శత్రువుల దాడులను ఎదుర్కొని పార్టీని, కార్యకర్తలను కాపాడడంలో లక్ష్మమ్మ చూపిన చొరవ అందరికీ ఆదర్శమనా ్నరు. ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నివాళులర్పించిన వారిలో ఎస్ఎఫ్ఐ భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర అనిల్, వనం రాజు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్, ప్రజా గాయకుడు పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఎన్ని కుట్రలు చేసినా ధర్మమే గెలిచింది

మోత్కూరు, (ప్రభాతవార్త :

2018 సంవత్సరంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కిషోర్ గెలవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అద్దంకి దయాకర్ దొడ్డి దారిన గెలవడానికి హై కోర్టును సంప్రదించడం హేయమైన చర్య అని ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్‌కుమార్, ఎంపీటీసీ జంగ శ్రీను తీవ్రంగా విమర్శించారు. మంగళవారం మోత్కూరులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. హై కోర్టును తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్ పార్టీ నుండి ఓడిపోయిన అభ్యర్థి అద్దంకి దయాకర్‌కు రూ.3వేల జరిమానా వేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో కోర్టులో ధర్మమే గెలిచిందని ఆయన అన్నారు. గాదరి కిషోర్‌పై అపనిందలు మోపి నిజాన్ని నిరూపించలేకపోయిన అద్దంకి దయాకర్‌కు తగిన గుణపాఠం హై కోర్టు చెప్పిందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు నిర్మాణాత్మకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు అనుకూలంగా పనిచేయాలి కానీ తప్పుదోవ పట్టించకూడదని ఆయన హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో మూడవ సారి కూడా గాదరి కిషోర్‌కుమార్ గెలవడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకుని ప్రజలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని, గత రెండు సార్లుగా ఎమ్మెల్యేగా ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి అద్దంకి దయాకర్ ఏ ఒక్కరోజు ప్రజా సమస్యల కోసం గాని పనిచేయలేదని, కేవలం ఎన్నికలలో వచ్చి ప్రజలను మభ్యపెట్టి పనిచేస్తున్నాడని విమర్శించారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సమాజం బాగుంటుంది

*వలిగొండ, ప్రభాతవార్త :*

మహిళలు ఆరోగ్యంగా బాగుంటేనే కుటుంబం, సమాజంలోని ప్రజలు కూడా ఆరోగ్యంగా బాగుంటారని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాతమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు అధ్యక్షతన ఆరోగ్య మహిళా క్లీనిల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళా సంరక్షణ కోసం పుట్టిన నాటి నుండి చివరి వరకు ఆదుకునేందుకు కేసిఆర్ కిట్, పోషకాహారం, కళ్యాణలక్ష్మి, మహిళ, వితంతువులకు ఆసరా పింఛన్‌లు కల్పించారు. ఇప్పుడు ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉండాలని, మహిళలకు ఆరోగ్య క్లినిక్ ప్రవేశపెట్టి ఆరోగ్యానికి బాధ్యత కల్పించాలని, ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం మన అదృష్టం అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండేందుకు ఎంత గానో దోహదపడుతుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 7 మండలాలలో ప్రారంభించుకోవడం జరుగుతుందని, మహిళలకు ఎన్నో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రతి మంగళవారం ఇక్కడ 100 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తారని అన్నారు. వైద్య పరీక్షలు చేసుకున్న ప్రతి మహిళా వివరాలు ఆన్‌లైన్ మహిళా ఆరోఒగ్య ఆప్‌లో డైన్‌లోడ్ చేసుకుని మెరుగైన వైద్యం కోసం మండల, జిల్లా, రాష్ట్ర స్తాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళకుండా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి గ్రామంలోని ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు మహిళలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎంపీపీ నూతి రమేష్‌రాజ్, స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనవాస్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమబాలనర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మండల రైతు కో.ఆర్డినేటర్ పడమటి మమత, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పడమటి మంజుల, ఎంపీటీసీ పలుసం రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైలజ, డా.సుమన్‌కళ్యాణ్, డా.జ్యోతి, వైద్యసిబ్బంది ఎలిమినేటి సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మహిళలు, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని తప్పుదోవ పట్టించే కోవలో బిజేపీ

## -సీపీయం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు

*వలిగొండ, ప్రభాతవార్త :*



నాడు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరల పీడనకు వ్యతిరేకంగా దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లీంల గొడవగా సృష్టించే బీజేపీ మతోన్మాద ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సీపీయం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సాయిగణేష్ ఫంక్షన్‌హాల్ సీపీయం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ .. నాడు తెలంగాణ ప్రాంతంలో నైజాం రజాకార్ల దొరల దోపిడీదారుల విధానాలకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ మతోన్మాద ఆలోచనలతో హిందూ, ముస్లీంల గొడవగా సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందని బిజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 10 నుండి 17 వరకు జరుగు సాయుద పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో సాగిన మహోత్తర సాయుధ పోరాటానికి బిజేపీకి ఎలాంటి సంబంధం లేదని నాడు దొరల దోపిడీ దౌర్జన్యకలు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆద్వర్యంలో మహోత్తర పోరాటం కొనసాగిందని అన్నారు. నాడు ఆ పోరాటంలో కులం, మతం, ప్రాంతం సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు పోరాడి నైజాం రజాకార్ల దొరల దోపిడీదారుల నుండి విముక్తి పొందారని, అలాంటి పోరాటాన్ని వక్రీకరించి మతోన్మాద విధానాలకు అనుకూలంగా మలుచుకునే కుట్రలను చేస్తుందని విమర్శించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట స్పూర్తితో నేడు దేశంలో మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బిజేపీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో అదికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీయం పార్టీ కార్యకర్తలు, నాయకులు మరింత ప్రజల్లోకి వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీపీయం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కలుకూరి రామచందర్, కూర శ్రీనివాస్, మెరుగు పాల్గొనగా జెండా ఆవిష్కరణను సీనియర్ నాయకులు దండం నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా మండల కమిటీ సభ్యులు కదండి సత్తిరెడ్డి వ్యవహరించగా సీపీయం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, పట్టణ కార్యదర్వి గర్ధాసు నరసింమా, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్ కర్ణకంటి యాదయ్యా, గాజుల ఆంజనేయులు, దుబ్బ లింగం, బోమనబోయిన జంగయ్యా, సీనియర్ నాయకులు కళ్ళెం సుదర్శన్‌రెడ్డి, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు వెలమకన్నె బాలరాజు మెట్టు రవీందర్‌రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, బొడ్డుపల్లి భిక్షపతి, మండల నాయకులు దొడ్డి భిక్షపతి, సిర్పంగి శ్రీరాములు, వేముల నాగరాజు, రాధారపు మల్లేశం, దోశపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# డిపో అద్దె బస్సుల యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



మంగళవారం రోజున యాదగిరిగుట్ట డిపో అద్దె బస్సుల యూనియన్ ప్రెసిడెంట్ బూడిద నరేష్ అధ్యక్షతన జరిగిన వివిధ డిపోల నుండి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన డ్రైవర్‌ల సహకారంతో రాష్ట్ర యూనియన్ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ అద్యక్షుడిగా రెంక రవి (మంచిర్యాల డిపో), జనరల్ సెక్రటరి వంగరాజు (వరంగల్ డిపో)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కోశాధికారిగా రాజు నాయక్ (సిరిసిల్ల డిపో), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవేందర్‌రెడ్డి (కోదాడ డిపో), రాష్ట్ర ఇంచార్జ్ గడ్డం శ్రావణ్‌కుమార్ (మహబూబాబాద్), ప్రచార కార్యదర్శిగా బూడిద నరేష్ (యాదగిరిగుట్ట)గా ఎన్నుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, మహిళలకై అనేక సంక్షేమ పథకాలకు ప్రవేశపెట్టడంతో పాటు అనేకమంది మహిళలు అనారోగ్యంతో బాధపడుతున్నారని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్‌ల నిర్మాణానికై పూనుకుందని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య మహిళా క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్‌ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా వైద్యశాఖ అధికారి మల్లికార్జున, డాక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి పీఎస్‌లో ఆరోగ్య మహిళా క్లినిక్ ప్రారంభం

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*



భూధాన్‌పోచంపల్లిలోని పీహెచ్‌సీ సెంటర్‌లో ఆరోగ్య మహిళా క్లినిక్‌ను మంగళవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన పతకం ఆరోగ్య మహిళ అని, ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల సమస్యలకు వైద్యం అందించడం కోసం ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే పెద్దాసుపత్రిలలో వారికి ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లతో పాటు నిరంతరం మెరుగైన వైద్యం అందుబాటులో ఉంటుందని, మన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఒక మంచి పథకం అని అన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు అమరవీజి కే.గోదయాదగిరి స్మారకస్థూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసుకుని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పింఆరు. అదేవిధంగా సైదాపురం గ్రామంలో నిర్మించినటువంటి రాపాలు కొండల్‌రెడ్డి, క్యాసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి నంద నర్సయ్యలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు సురోజు లక్ష్మిబాయిను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిధిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం క్రిష్ణ మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం స్వతంత్ర్యం భారతంలో తెలంగాణ విముక్తి కొరకు సాయుధ పోరాటం నిర్వహించి 4వేల అమరవీరుల రక్తతర్పణతో నిజాంను పారద్రోళి స్వాతంత్ర్య భారతదేశంలో విలీనం చేయించామని, భూ సంస్కరణలు వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించిన చరిత్ర కమ్యూనిస్టులదని, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజేపీ చరిత్రను వక్రీకరిస్తూ హిందూ, ముస్లీంల సమస్యను చిత్రీకరిస్తూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను చెరిపి వేయాలని చూస్తుందని, స్వతంత్ర్య పోరాట చరిత్రలో గాని, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో కానీ బిజేపీ ఏనాడు పాల్గొనలేదని, చరిత్రను వక్రీకరిస్తే చరిత్ర హీనులవుదని దుయ్యబట్టారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ మాట్లాడుతూ .. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి భవిష్యత్తు తరాలకు తెలిసేందుకు పాఠ్య పుస్తకాలలో చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు, మండల సహాయ కార్యదర్శులు పేరబోయిన పెంటయ్యా, మండల కార్యవర్గ సభ్యులు మునుకుంట్ల నర్సమ్మ, గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్, చందునాయక్, బొమ్మడి నర్సింహ్మా, ఎర్రం శ్రీను, సందీప్, ఎం.దామీద్, సైదపురం అమరవీరుల కుటుంబసభ్యులు రాపోలు లింగారెడ్డి, నంద వెంకటేష్, సైదాపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తోటకూరి మల్లేష్, అచ్చిన సిద్ధేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతరం పోరాడుతుంది

**మఠంపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సూ ర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ మండల సమితి ఆద్వర్యంలో రా ష్ట్ర సమితి పిలుపు మేరకు సెప్టెంబర్ 11 నుండి 17వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మండల కేంద్రంలోని అమరజీవి కామ్రెడ్ కె.వి.రాజు స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ పోడు భూములు సాగు చేసుకునే రైతులందరికీ పట్టాలు ఇవ్వా లని, 540 సర్వేనం.లో ఉన్న సమస ్యలను పరిష్కరించాలని, వాస్తవంగా భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజే యాలని, దరఖాస్తు చేసుకున్న బిసి బందు, దళిత బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అమరవరపు పున్నయ్య, హుజూర్‌నగర్ పట్టణ సిపిఐ



కార ్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకుడు దాశరధి రామకృష్ణ, షేక్ బాలసైదా, మల్లెల శ్రీనివాస్, వెంకటయ ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని ర్యాలీ, వినతిపత్రం

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 243, 244 సర్వేనెంబర్లు గల ఆరు ఎకరాల 1 కుంట ప్రభుత్వ భూమిలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంచాలని నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి నుండి ప్రదర్శనగా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రంను మంగళవారం అందజేశారు. ఈ భూమిని రియల్ ఎస్టేట్ కబ్జాదారులకు గురికాగా ఇటీవల ప్రభుత్వం బోర్డులు పెట్టినా ఆక్రమణలకు గురవుతుందని వినతిపత్రంలో



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిరుపేదల సంఘం నాయకులు వాస పల్లయ్య, వాసా కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, మరియమ్మ, దుర్గమ్మ, రంగయ్య, లక్ష్మయ్య, మంగమ్మ, లక్ష్మి, పావని, పిఓడబ్ల్యు మహిళ సంఘం తదితరలు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలనా దార్శనికుడు సిఎం కెసిఆర్

**దేవరకొండ,12సెప్టెంబర్,ప్రభాతవార్త:**

ప్రజా పరిపాలనా దార్శనికుడు సిఎం కెసిఆర్ అని దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల కేంద్రంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఈ కార్యాలయాన్ని , క్వ్యాసి డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆనతి కాలంలోనే ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సమిష్టి కృషితోనేడు అన్నిరంగాలలో అభివృద్ధి చెంది,అద్భుత ఫలితాలు సాధించిందని తెలిపారు.దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ మారిందన్నారు. తెలంగాణలో నూతన జిల్లాలను,మున్సిపాలిటీలు, మండలాలను గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు మాధవరం సునీత జనార్ధన్‌రావు, వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్‌లు పల్లా ప్రవీణ్‌రెడ్డి,ముక్కమల్ల బాలయ్యవెలుగూరి వల్లపురెడ్డి,పంచాయతీ రాజ్ ఈఈ మాధవి, డీఈలు లింగారెడ్డి, రామచంద్రరెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,రమావత్ దస్రునాయక్, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, లోకసాని తిరుపతయ్య, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొందేటి మల్లారెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ శ్రీను, యసాని రాజవర్ధన్‌రెడ్డి ,సర్పంచులు,ఎంపిటిసిలు ,తదితరులు పాల్గొన్నారు.



# విశ్వవిద్యాలయాల శాశ్వత నిర్మాణాలకు ప్రాధాన్యత

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



విశ్వవిద్యాలయాలు లాంటి శాశ్వత నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించి నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యాసంక్షేమం, మైలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మహాత్మాగాంధి విశ్వవిదా ్యయంలో జరుగుతున్న నిర్మా ణాల పనులను పరిశీలించి అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడా రు.అధికారుల స్వీయ పర్యవేక్షణ అత్యంత అవసరమని, అలస త్వాన్ని సహించమని అధికారులకు సూచించారు.అనంతరం ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ కృష్ణారావు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర పర్యవేక్షణ చేశారు ఓఎస్‌డి ఆచార్య రవి, ఇంజనీరింగ్ అధికారులు విరూపాక్ష, రవీంద్రారెడ్డి, శైలజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌మాధవి పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



శ్రావణ మాసం సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నాయిూబ్రాహ్మణుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఉత్సవాలలో పాల్గొని ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బోనాల ఉత్సవాలను ప్రజలు శాంతియేతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శివశంకర్, రాములు, గడ్డం వెంకటేశ్వర్లు,యాదయ్య, అమరవాది రాజు, ప్రజ్ఞాపురం శ్రీను, కృష్ణ, వెంకట్ గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు వేసే విధానం విద్యార్ధులు తెలుసుకోవాలి

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

స్థానిక కస్తూరి బా పాఠశాలలో మంగళవారం విద్యార్ధులకు ఎన్నికల గురించి, ఓటు వేసే విధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు విద్యార్థులకు ఓటు నమోదు చేసే విధంగా, ఓటు వేసే విధానం, ఓటు విలువ, పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక గ్రామపంచాయితీల ఎన్నికల ప్రక్రియగురించి, ఎలక్షన్లలో గ్రామ సర్పంచ్, శాసనసభ్యుడు, పార్లమెంట్ సభ్యుడిని ఎన్నుకునే విధానం, ఎన్నికల తీరు తెన్నులు, ఎన్నికలలో ప్రభుత్వ ఉద్యోగుల, అధికారుల బాధ్యత, ఓటర్ల హక్కులు వివరిస్తూ విద్యార్ధులతో ఓట్లు వేసే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండల అధికారులు, విద్యాధికారులు, కస్తూరి బా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా ప్రభుత్వం

**దేవరకొండ,12సెప్టెంబర్,ప్రభాతవార్త:**



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకమార్ అన్నారు.దేవరకొండ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో మంగళవారం రుణమాఫీ పత్రాలను ఎమ్మెల్యే రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టె అన్నదాతకు అండగా రెండు సార్లు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు మాధవరం సునీత జనార్ధన్‌రావు, వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్‌లు పల్లా ప్రవీణ్‌రెడ్డి,ముక్కమల బాలయ్య ముక్కమల్ల బాలయ్యవెలుగూరి వల్లపురెడ్డి, జెడ్పీటిసి సలహాదారు పసునూరి యుగందర్‌రెడ్డి,వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,రమావత్ దస్రునాయక్, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, లోకసాని తిరుపతయ్య, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ఉజ్జిని విద్యాసాగర్ రావు,సర్పంచుల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీను,నేనావత్ శ్రీను, యసాని రాజవర్ధన్‌రెడ్డి,సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నివారించాలని ర్యాలీ

తిరుమలగిరి 12 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను వాడడం నివారించాలని శ్రీపోతన గోశాల ఆధ్వర్యంలో మండలంలోని సిద్ది సముద్రం తండాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడడం వలన వాతావరణ కాలుష్యం దెబ్బతింటుందని చెప్పాలన్నారు. ప్లాస్టిక్ వాడేసి పడేసిన తర్వాత భూమిలో కరిగిపోకుండా ఉండి భూసారాన్ని దెబ్బ తీస్తుందని ప్లాస్టిక్ వాడకానికి బదులు గోనె సంచులు వాడాలని, కూరగాయలకు, టిఫిన్లకు ఏలాంటి చిన్న




అవసరమున్న ప్లాస్టిక్ అధికంగా వాడి వాతావరణ కాలుష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో నుండి ఏ సరుకులు తీసుకోవడానికి బయటకు వెళ్లిన గోనె సంచులు తీసుకోని వెళ్లి భవిష్కత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షులు దేవేందర్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణగా ధారా శ్రీనివాస్

నాగారం 12 ప్రభాతవార్త

రాష్ట్ర బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణగా అవార్డును మండల ఎంపిఓ ధారా శ్రీనివాస్ అందుకున్నారు. అర్పిత సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ 22వ వార్షికోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రాంగణంలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ధారా శ్రీనివాస్‌కు సాహిత్య విభాగంలో చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ చైర్మెన్, మాజీ ఎంపి డా.సముద్రాల వేణుగోపాలచారి, బిసి కమిషన్ చైర్మెన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మరియు బి.లక్ష్మీకాంతంలు ఐఏఎస్(రిటైర్డ్) బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ, ప్రముఖ నవలా



రచయిత్రి డా.కె.వి.కృష్ణకుమారి, ప్రముఖ చిత్ర దర్శకులు శివనాగు, డా.ఎం.ప్రభాకర్, ఓఎస్‌డి సెక్రటేరియేట్, అమరావతి మరియు కార్యక్రమ నిర్వాహకులు డా.గనగళ్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను
## పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



పోచంపల్లి మండలంలో రెండవ రోజు జరుగుతున్న అంగన్‌వాడీ సమ్మెకు సీపీయం పార్టీ ఆద్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మద్దతు తెలిపి మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పొట్టగొట్టే విదంగా అనేక చట్టాలను సవరణ చేస్తూ కార్మిక చట్టాలను రద్దు చేయాలని అనేక ప్రయత్నాలు చేస్తుందని, గతంలో అనేక పోరాటాల ద్వారా సాదించుకున్న 8 గంటల పని విధానాన్ని పని హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం అడగకుండా వారితో అనేక చట్టాలను చేస్తుందని అన్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే ఏ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ కాలం వెల్లదీస్తుందని అన్నారు. నిత్యం పెరుగుతున్న నిత్యావసర ధరలు అదుపు చేయలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం చాలిచాలని వేతనాలతో పనిచేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోని స్థితిలో వారి సమస్యలను పరిష్కరించడం వైపు ఆలోచించడం లేదని కార్మిక ప్రభుత్వంగా చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. కార్మికులందరూ తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మెలు చేస్తే సమ్మెలే చేయడం వల్ల మీ ఉద్యోగాలను తీసేస్తామని బెదిరిస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ కార్మికుల సమ్మె చేస్తుంటే ఇతరులతో తాళాలు పగలగొట్టి సెంటర్‌ను ఎలా తీపిస్తారని సమ్మె చేసుకుని మక్కులను సాధించుకోవడం కార్మికుల హక్కు అని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి అంగన్‌వాడీలకు కనీస వేతనాలతోపాటు ఆరోగ్య సౌకర్యం, పీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకు సీపీయం పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్వి కోటా రామచంద్రారెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునంద, రుకిణీ, జంగమ్మ, వసంత పారిజాతమంజుల, అన్నపూర్ణ, స్వప్న, మణెమ్మ, సరితా, పద్మ, కళ్యాణి, హేమలత, మంగ చంద్రకళ పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలను తలపించిన మాక్ పోలింగ్

నాగారం 12 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మాక్ పోలింగ్ సాధారణ ఎన్నికలను తలపించింది. ఈ సందర్భంగా విద్యార్థులు పోలింగ్‌లో పాల్గొని ఓటు ప్రాముఖ్యతను ఓటు వేసే విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు కుంట రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, యాకమల్లు, రాజేంద్రకుమార్, కరుణాకర్, గణేష్, జగన్, సెరినా, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం భవనాన్ని ఏర్పాటు చేయాలని వినతి

నూతనకల్ 12 ప్రభాతవార్త



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో గౌడ సంఘం భవనాన్ని ఏర్పాటు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు తాడూరి సైదులు గౌడ్ తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తండు సత్యనారాయణ, ఉప్పలయ్య, లింగయ్య, గుండు లింగయ్య, శ్రీహరి, వెంకటేశ్వర్లు, శ్రవణ్, యాదగిరి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




# తుంగతుర్తిలో కాషాయం జెండా ఎగరడం ఖాయం

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరడం ఖాయమని భాజపా జిల్లా అధికార ప్రతినిధి వై.దీనదయాళ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు స్థానికేతర ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారని అందుకే అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇప్పటి వరకు శాసన సభ్యులలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు మినహాయిస్తే ఎప్పుడు స్థానికేతరులు ఎన్నిక కావడం వలన ఎవరు ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సంకినేని వెంకటేశ్వర్‌రావు హాయంలో ఉన్న అభివృద్ధి మాత్రమే కనబడుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో స్థానికుడైన బిజెపి ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య బిజెపి అభ్యర్థిగా నిలబడుతున్నారని ప్రజలు స్థానికులకు పట్టం కట్టడానికి నిర్ణయించుకున్నారని అన్నారు. ఇంతవరకు ఏ పార్టీ స్థానికులకు టికెట్ ఇవ్వడం లేదని రిజర్వేషన్ ఉద్దేశం దెబ్బతింటుందని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడిందని చెప్పారు. రోడ్డు, పాఠశాలల పరిస్థితి ఆధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులు ఏ శాఖ అధికారులు కూడా బాధ్యతయుతంగా పనిచేయడం లేదని అన్నారు.

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అడ్డగూడూరు 12 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సైబర్ నేరాలు ఇటీవల జరుగుతున్న దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంగళవారం మండల పరిధిలోని కోటమర్తి, చిర్రగూడూరు గ్రామాల్లో పోలీసు జాగృతి కళాబృందం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో మాదిరి ఎన్నికలు

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీలోని అనంతారం మోడల్ స్కూల్‌లో మాదిరి ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎన్నికల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వారం రోజుల పాటు ఎన్నికలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించుటకు విద్యార్థులకు కలెక్టర్ ఆదేశాల మేరకు వివరించామని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, ప్రీ సైడింగ్ ఆఫీసర్, సహాయ ప్రీసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఏజెంట్లుగా ఎంపికైన విద్యార్థులు బాధ్యతగా మాదిరి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులు గెలుపొందడానికి చేసిన ప్రచారం, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. మాదిరి ఎన్నికలకు రిసోర్స్ పర్సన్స్‌గా ఉపాధ్యాయులు జానయ్య, సంజీవ్‌కుమార్, హేమలత వ్యవహరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

విద్యార్థిని, విద్యార్థులకు మరియు బడుగు బలహీన వర్గాలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మంగళవారం పాల్వాయి, మునింఖానిగూడెం, మక్కపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచితంగా విద్యార్థిని, విద్యార్థులకు 350 మందికి స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని కొనియాడారు. మీ పాఠశాలలకు ఏ విధమైన సహాయం కావాలన్నా చెప్పండి నేను చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా విస్తృతంగా పర్య టించి బాధితులను ఆదుకునేందుకు నావంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న కాలంలో నేను ఏ పార్టీ తరపున పోటీ చేసిన ఆదరించాలని కోరడం జరిగింది. అదే విదంగా పాల్వాయి గ్రామంలోని నిరుపేదలను 10 మందిని గుర్తించిన బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు, వారికి బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గాలిసరిత రవికుమార్ గౌడ్, నల్లగొండ జిల్లా రైతు సమన్వయ సమితి మెంబర్ కంచర్ల విజయేందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం



వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, సర్పంచులు మణిపాల్ రెడ్డి, షేక్ మదర్షా, సయ్యద్ మియా, పద్మా వెంకటేశ్వర్లు, జనార్థన్‌రెడ్డి, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గ మత్స్యకార సొసైటి చైర్మన్ మేకల వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, మాజీ ఎంపిటిసి శ్రీరాములు, యస్సీ సెల్ మారెపాక గిరి, మాజీ సర్పంచులు అచ్చాలు, గ్రామ శాఖ అధ్యక్షులు బైరెడ్డి సత్య నారాయణ, మాలె పర్వతరెడ్డి, మాలె వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

**తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన**

*తిప్పర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

ఆశ వర్కర్స్‌కు కనీస వేతనం రూ. 18వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్‌ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్షులు టి. పార్వతమ్మ, గాదరి పూలమ్మ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల పిహెచ్‌సి ముందు ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను రూ. 18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని పారితోషకం లేని అధనపు పనులు ఆశాలతో చేయించకూడదని ఆశలకు పనిభారం తగ్గించాలని



పెండింగ్‌లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆశవర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్షులు టి. పార్వతమ్మ, గాదరి పూలమ్మ, భిక్షవమ్మ, ఎల్లమ్మ, మల్లేశ్వరి, శైలజ, రేణుక, పుష్ప, విజయ నాగమ్మ, రాజశ్వేరి, నీలమ్మ, సైదమ్మ, వెంకటమ్మ, జ్యోతి, పద్మ, చంద్రకళ, రుద్రమ్మ, సుజాత, యాదమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం : గూడూరు

*బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి దీమా వ్యక్తం చేశారు. మండలంలోని జియాపల్లి తండా కు చెందిన పలువురు ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై నారాయణరెడ్డి సమక్షంలో మంగళవారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన ధరావత్ చింటు నాయక్, ధరావత్ ప్రేమ్ సాగర్, రాజు, బానోతు మహేష్, శివకుమార్, ప్రకాష్, ముడావత్ లోకేష్, నర్సింహా తదితరులున్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



భూమికోసం, భుక్తి కోసం, పీడి ప్రజల విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా నాడు జరిగిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు గ్రామ గ్రామాన ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చీరిక సంజీవరెడ్డి, గంగదేవి సైదులు, బూర్గు కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, పల్లె మధు, పొట్ట శ్రీను, ఆదిమూలం నందీశ్వర్, కొండె శ్రీశైలం, బోయ యాదయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ వైద్యంను సద్వినియోగం చేసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



అన్నారు. నారాయణ పురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా క్లీనిక్‌ను ఆయన మంగళవారం ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఆయన మాటా



డుతూ ప్రభుత్వ వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సిఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిటిసి గాలయ్య, కత్తుల లక్ష్మయ్య, లారీ బిక్షం, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.




## వార్తకు స్పందన

*చండూరు,12సెప్టెంబర్,ప్రభాతవార్త:*



"చెట్లు కొట్టారు, చెత్తను మరిచారు" వార్త జాతీయ దినపత్రికలో మంగళవారం ప్రచురితం కాగా, వార్తకు మున్సిపల్ కమీషనర్ ఖాజా మొయిజుద్దీన్ స్పందించారు.మున్సిపాలిటీ ట్రాక్టర్లలలో చెత్తను కార్మికులతో తీయించి డంపింగ్‌కు పంపించే ఏర్పాట్లు చేశారు.

## బిసిల వ్యతిరేకి కెసిఆర్‌ను ఓడించాలి

**....కావలి అంజనేయులు**

*చండూరు,12సెప్టెంబర్,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ప్రకటించిన సీట్లలో బిసి కులాలకు 23మాత్రమే కేటాయించారని,బిసిలకు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్యాయం చేశారని జిల్లా అధ్యక్షులు కావలి అంజనేయులు అన్నారు. మంగళవారం చండూరులోని భరత్ చంద్ర గార్డెన్‌లో ముదిరాజ్ మహాసభ మండల సమావేశం కావలి అంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కులాలు 133 ఉండగా, కేవలం 5 బిసి కులాలకు సీట్లు కేటాయించి మిగిలిన బిసి కులాలకు మొండి చేయి చూపించారని అన్నారు. 60శాతం ఉన్న బిసిలకు 67 శాతం సీట్లు కేటాయించాలి కానీ 23 మాత్రమే ఇచ్చారని , 60లక్షల జనాభా కలిగిన ముదిరాజ్‌లకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా ముదిరాజ్‌లందరూ ఏకమై కెసిఆర్ ప్రకటించిన అభ్యర్థులను ఓడించాలని తీర్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మేకల వెంకన్న, సర్పంచ్ పడమటితాళ్ల ,ఎం.యాదయ్య, బి.సైదులు, దాసరి అంజయ్య, దాసరి నారాయణ, కావలి సురేష్, అశోక్,గంట యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చేసే వరకు ఉద్యమం ఆగదు

*నాంపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



నాంపల్లిని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చేసే వరకు ఉద్యమం ఆగదని నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద క్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని, అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్‌గా తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్య క్షుడు నాంపల్లి చంద్రమౌళి, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, గుమ్మడి రవీందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బుషిపాక నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పన్నాల మల్లయ్య, పెరుమాళ్ల రాజు, జి. యాదగిరి, ఎం. శివగౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టు

– పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలంటే కోర్టుల సంఖ్య పెంచాలి

– తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే..



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తమ కేసుల కొరకు జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి పడుతున్న అనేక వ్యయప్రయాసలను దృష్టిలో పెట్టుకొని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యుల విజ్ఞప్తి మేరకు హుజూర్‌నగర్‌కు జిల్లా అదనపు న్యాయస్థానాన్ని మంజూరు చేసి పర్చువల్‌గా ప్రారంభించామని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్ అదనపు జిల్లా కోర్టును పర్చువల్‌గా ప్రారంభించి ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి కోర్టుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇక్కడ జిల్లా కోర్టు ప్రారంభమైనందున ఈ ప్రాంత వాసులకు ఈ కోర్టు చాలా సౌకర్యంగా ఉండటమే గాక సత్వర న్యాయం లభించడానికి మార్గం సులభతరమైందన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ్, సూర్యపేట పోర్టు ఫోలియో జడ్జి శ్రీమతి జస్టిస్ శ్రీసుధా, జస్టిస్ సృజన తదితరులు మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ న్యాయస్థానం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని భౌతికంగా ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి కోర్టును ప్రారంభించారు. వేదపండితులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి కోర్టు హాల్‌ను, ఛాంబర్‌ను ప్రారంభింపజేసి మంత్రోచ్చారణలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని అదనపు జిల్లా న్యాయపీఠంపై కూర్చోబెట్టగా ఆయన కేసుల విచారణను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లాకోర్టును మంజూరి చేయించడంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి చేసిన కృషి వర్ధనాతీతమన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాదే బాధ్యతలు స్వీకరించిన తర్వాత అదనపు జిల్లా కోర్టు ప్రారంభోత్సవం హుజూర్‌నగర్ జిల్లా న్యాయస్థానమే కావడం ఈ ప్రాంత వాసులకు సంతోషదాయకమన్నారు. హుజూర్‌నగర్‌లో అదనపు జిల్లా న్యాయస్థానం ప్రారంభం కావడం మూలంగా ఈ ప్రాంత 7 మండలాల ప్రజల ముంగిళ్లకు న్యాయసేవలు చేరినట్లయిందన్నారు. ఇటీవల జరిగిన లోక్ అదాలత్ విజయవంతానికి ఇక్కడి న్యాయవాదులు చేసిన కృషి మర్చిపోలేనిదన్నారు. జిల్లావ్యాప్తంగా 10వేల కేసులు రాజీ అవుతాయని భావించగా అందుకు భిన్నంగా 18వేల కేసులు పరిష్కరింపజేసి రాష్ట్రస్థాయిలో 7వస్థానంలో నిలిచామన్నారు. జూనియర్ న్యాయవాదులు నిరంతర విద్యార్థిగా న్యాయశాస్త్ర గ్రంథాలను చదువుతూ వృత్తిలో నైపుణ్యం పెంచుకొని కక్షిదారులకు మంచి సేవలు అందించాలని కోరారు. ప్రజలకు న్యాయ వ్యవస్థ పట్లఎంతో అభిమానం, ప్రేమ, నమ్మకం, విశ్వాసం, వినయం, విధేయతలు ఉన్నాయని అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి సత్వర న్యాయం అందించడానికి న్యాయవాదులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో నమ్మకం ఉన్న ఏకైక వ్యవస్థ న్యాయ వ్యవస్థ అని, అట్టి న్యాయవ్యవస్థలో మనం పని చేయడం మన అదృష్టం అన్నారు. కోదాడ పట్టణంలో నాలుగు కోర్టుల భవన నిర్మాణానికి కూడా త్వరలోనే భూమి పూజ చేస్తామన్నారు. అలాగే తుంగతుర్తిలో కోర్టు భవన నిర్మాణానికి కూడా త్వరలోనే భూమి పూజ చేస్తామని దానికి సంబంధించిన ప్రయత్నాలు ముమ్మరం చేశామని తెలిపారు. ముందుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి స్వాగత ఉపన్యాసం చేయగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లు మాట్లాడారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని గజమాల, శాలువాలు, పూలదండలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్‌ల ప్రతినిధులకు ఈ సందర్భంగా మెమోంటోలు అందజేశారు. పోలీసులు చేసిన గౌరవ వందనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి స్వీకరించారు. అనంతరం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశానికి విచ్చేసి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని బోకే, పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్‌పి రాజేంద్ర ప్రసాద్, అడిషనల్ ఎస్‌పి మేక శ్రీనివాసరావు, డిఎస్‌పి ప్రకాశ్, సిఐ రామలింగారెడ్డి, ఏడు మండలాల ఎస్ఐలు, న్యాయవాదులు నారపురాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, కొణిజేటి వేణు, చింతలపూడి సుదాకర్, నట్టె సత్యనారాయణ, ఏజిపిలు ఉప్పల గోపాలకృష్ణమూర్తి, అంబటి శ్రీనివాసరెడ్డి, చనగాని యాదగిరి, కమతం నాగార్జున, కుక్కడపు బాలకృష్ణ, జక్కుల వీరయ్య, నాగేష్ రాదోడ్, క్రాంతికుమార్, మహిళ న్యాయవాదులు ప్రదీప్తి, రమాదేవి, రేణుక, దీపిక, బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల నాగేశ్వరరావు, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, గూడెపు శ్రీనివాస్, డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి పాల్గొన్నారు. హుజూర్‌నగర్, కోదాడ, సూర్యపేట, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, నకిరెకల్, నల్లగొండ, దేవరకొండ, నిడమనూర్, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.







## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్.వెంకట్రావ్



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** జిల్లాలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు-2023 సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం నందు హుజూర్‌నగర్ నియోజకవర్గస్థాయి రెవిన్యూ, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్‌పి రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ పటిష్టమైన ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, అలాగే సమస్యాత్మకమైన, దుర్బలమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎక్కడ కూడా ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో రూట్ మ్యాప్ పక్కాగా ఉండాలని, పటిష్టమైన పోలీస్ రక్షణతోపాటు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూట్‌మ్యాప్, పోలీస్ బందోబస్తు, సమస్యాత్మక కేంద్రాల నిర్వహణ, అక్రమ రవాణ నిరోధం, వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు, ఎన్నికల నియమావళి అమలు అంశాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండి పని చేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్‌పి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లో నియోజకవర్గాల వారీగా సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎన్నికల నిర్వహణలో భాగంగా పటిష్ట బందోబస్తు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మఠంపల్లి అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఎస్‌పితో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి నాగేశ్వరరావు, ఆర్‌డిఓ జగదీశ్వర్‌రెడ్డి, ఎస్‌డిపివో, మండల స్థాయి అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు

-కలెక్టర్ కృష్ణారెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త :** ఈనెల 15న నిర్వహించబడే టెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న టెట్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష జరుగుతున్నదని, ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ ఒకటి, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించబడుతున్నట్లు, పరీక్ష వ్రాసే అభ్యర్థులు ఉదయం 9:3న, మధ్యాహ్నం 2:30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితులలో కూడా పరీక్ష కేంద్రాల లోపలకు అనుమతించబడరని తెలిపారు. విద్యార్థులు పరీక్షకు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్‌పైన బ్లాక్ పాయింట్‌న పెన్నుతో మాత్రమే బబుల్ చేయాలని, ఓఎంఆర్ షీట్‌లో అన్ని వివరాలను నింపాలని సూచించారు. తమ వెంట హాల్ టిక్కెట్ తప్పనిసరిగా తేవాలని, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, వాచీలు, సెల్‌ఫోన్లు తేకూడదని, స్క్రైట్ కావలసిన వారు ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంటును సంప్రదించాలని సూచించారు. హాల్ టిక్కెట్‌పై ఫోటో ప్రింట్ రాని వారు ఫోటోను హాల్ టిక్కెట్‌పై అతికించి గజిటెడ్ సంతకం చేయించాలని, ఏదైనా గుర్తింపు కార్డుతో ముందుగానే జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు. అన్ని సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, వైద్య శాఖ ద్వారా ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సిసి కెమెరాలు పర్యవేక్షణలో పూర్తి బందోబస్తుతో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు తదితర అన్ని వసతులు కల్పిస్తామని, పరీక్ష వ్రాసే అభ్యర్థులు కానీ, పరీక్ష నిర్వహణ సిబ్బంది కానీ అవకతవకలకు పాల్పడితే యాక్ట్ 22 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఆరోగ్య మహిళా క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా అందించే వైద్య సేవలు,పరీక్షలను గురించి ప్రతి మహిళలకు అవగాహన కల్పించి పిహెచ్‌సి పరిధిలోని మహిళలందరికి మాస్టర్‌హెల్త్ చెకప్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు. మంగళవారం శాలిగౌరారం పిహెచ్‌సిలో నూతనంగా మహిళా ఆరోగ్య క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు. ప్రతి మహిళ తన ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా ఎనిమిది రకాల వైద్య సేవలు, అన్ని ఆరోగ్య పరీక్షలు మహిళలకు మాస్టర్ హెల్త్ చెకప్ ద్వారా ఉచితంగా నిర్వహిస్తుందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రిలో మాస్టర్ హెల్త్ చెకప్‌కు రూ.3వేల నుండి రూ. 5వేల వరకు ఖర్చు చేయవలసి వుంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్య క్లినిక్‌ల ద్వారా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుందని కొల్కోస్కోపి, మమ్మోగ్రఫి, ఈసిజి అల్ట్రా సౌండ్ స్కానింగ్, రక్త పరీక్ష, మూత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆరు నియోజకవర్గాలలో కట్టంగూర్, నల్లగొడ పట్టణం, మాన్యంచెల్క, మర్రిగూడ, వేములపల్లి, నిడమనూరు, డిండి పిహెచ్‌సిలో అంతర్జాయతీ మహిళా దినోత్సవం మార్చి 8న మహిళా ఆరోగ్య క్లినిక్‌లు ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక మహిళా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళలు అందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముందుగా ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్‌లు, వర్కర్‌లు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డా. కొండల్ రావు, జెడ్పీటిసి రనీల, ఎంపిటిసి జోగు సైదమ్మ, తహశీల్దార్ పాల్‌సింగ్, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య, పిహెచ్‌సి వైద్య అధికారి డా.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహక అధ్యక్షులకు ఘన సన్మానం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యనిర్వహక అధ్యక్షులు చాడ భాస్కర్‌రెడ్డిని గజ మాలతో పూలదండలతో శాలువాలతో ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అటు కేంద్రంలో అధికారంలోకి తేవడానికి ప్రతి కార్యకర్తలు గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే కార్యక్రమాలు చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పవన్‌రాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు యదవ్, యూత్ ఉప అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు వాళ్ళపు రమేష్, భూక్యా వినాయక్ మండల కార్యదర్శి సురేష్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, మండల నాయకులు సురేందర్ నాయక్, వినోద్ నాయక్, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ సభ విజయవంతానికై డిసిసి సన్నాహక సమావేశం

**భువనగిరి ప్రభాతవార్త:**



భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ స్టార్ క్యాంపైనర్ కోమటిరెడిన్డ వెంకటరెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయధికార విభాగం సిడబ్ల్యూసి సమావేశాలు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈనెల 17న హైదరాబాదులో జరగు విజయభేటి సభ విజయవంతానికై మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వివిధ మండలాల, పట్టణాల, బ్లాక్‌ల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు. జిల్లా నుండి గ్రామస్థాయి, బూత్ స్థాయి, వార్డు స్థాయి, పట్టణ స్థాయి నుండి మొత్తం 50 వేల మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను తరలించాలని నిర్ణయించడం జరిగింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి విజయభేరి సభ విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి రానున్న ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పనిచేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పంజాల రామాంజనేయులు గౌడ్, వలిగొండ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, పీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, కసుబ్బ శ్రీనివాసరావు, సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, పాక మల్లేష్ యాదవ్, ఎలిమినేటి కృష్ణారెడిన్డ, కానుగు బాలరాజ్ గౌడ్, పాశం సత్తిరెడ్డి, నమిల మహేందర్ గౌడ్, కూర వెంకటేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్ ు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి టీచర్లుకు సంఘీభావం తెలిపిన తుర్కపల్లి కాంగ్రెస్ నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడి టీచర్‌లకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినేంట్ చేయాలనీ, కనీస వేతనం రూ.26 వేలు జీతం ఇవ్వాలని, పెన్షన్, ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని వారి డమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు, ధనవత్ భాస్కర్ నాయక్, మండల కార్యదర్శి సురేష్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, మండల నాయకులు, సురేందర్ నాయక్, వినోద్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లేష్, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కుతో యువతకు ఉపాధి ప్రభుత్వ విప్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**




ఇండస్ట్రియల్ పార్కుతో నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కలుగుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జెఎం ఫంక్షన్ హాల్‌లో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌కు స్థలం సేకరించి 38 మంది భూ నిర్వాసితులయిన మామిడికుంట తండకి చెందిన 78మంది లబ్ధిదారులకు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి మండలం చాలా వెనుకబడి ఉందని ఇట్టి మండలంలో ఇండస్ట్రియల్ పార్కు రావడంతో యువతకు ఉపాధి లభ్యంతో పాటు మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండల కేంద్రంలోని ఇండస్ట్రియల్ పార్కు స్థల సేకరణకు 38మందికి 57 ఎకరాల స్థలానికి ఒక్క ఎకరానికి 17 లక్షల 50 వేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేసినట్టు తెలిపారు. నరసింహ సాగర్ జలాశయ భూసేకరణ నిర్వాసితులకు తెలిపారు. రాబోవు కాలంలో తుర్కపల్లి మండలం హైదరాబాదుకు దగ్గర ఉండడం వల్ల చాలా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యాసుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఆర్డిఓ కార్యాలయం ఏఓ మందడి ఉపేందర్‌రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరనున్న జిట్టా, ఎన్నం శ్రీనివాసరెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:**

బీజేపీ నుంచి సస్పెండ్ అయిన ఆ పార్టీ నేతలు జిట్టా బాలకృష్ణారెడ్డి, ఏన్నం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు వారిద్దరూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో భేటి అయ్యారు. ఈనెల 17న తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభలో ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ సమక్షంలో వారిద్దరూ చేరడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. జిట్టా బాలకృష్ణారెడ్డి మలిదశ తెలంగాణ ఉద్యమంలో భువనగిరి ప్రాంతంలో కీలకపాత్ర వహించారు. కేసీఆర్‌తో ఏర్పడ్డే విభేదాల కారణంగా మొదటిలో పార్టీ టికెట్టు దక్కకున్న ఇండిపెండెంట్‌గా పోటీ చేసి అధికార పార్టీ కంగు తినిపించి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. అనంతరం ఏర్పడ్డ రాజకీయ మార్పుల నేపథ్యంలో బిజెపిలో చేరి ఇటీవలనే ఆ పార్టీ నుండి సస్పెండ్ గురయ్యారు.

## వినాయక చవితి నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో చేయాలి

**భువనగిరి ప్రభాతవార్త:**



వినాయక చవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి సంఘం నాయకులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో ఈనెల 18న వినాయక చవితి పండుగ, 27న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను చేయాలని, పెద్ద విగ్రహాల మండపాల వద్ద అగ్నిమాపక ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక ఏర్పాట్లు పరిశీలించాలని, కమిటీ ప్రతినిధులకు అవసరమైన సూచనలు అందించాలని జల్లా అగ్నిమాపక అధికారికి సూచించారు. నిమజనం సంబంధించి భువనగిరి పట్టణంలో నిర్దేశించిన పాయింట్లు వద్ద పూర్తిస్థాయి బారికేడ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టం త్రాగునీరు, లైటింగ్, మొబైల్ టాయిలెట్ నిర్వహించాలని మున్సిపల్ కమీషనరుకు, నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్‌లను ఏర్పాటు చేయాలని, నీటిపారుదల శాఖ అధికారులకు, నిమజ్జన పాయింట్లు వద్ద గజగతగాలను ఎక్కువగా ఏర్పాట్లు చేయాలని, వారి వివరాలు ముందుగానే జిల్లా యంత్రానికి అందించాలని మత్స్యశాఖ అధికారిని, నిమజ్జన పాయింట్ల వద్ద 108 వాహనాలు, ఏర్పాటు చేయాలని, ప్రతి పాయింట్ వద్ద అలాగే మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు ఉత్సవ కమిటీ మెంబర్లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని పండుగ, నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా అడిషనల్ రెవెన్యూ అడిషనల్ ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధకిరాఇ అమరేందర్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి జగన్నాధరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి నాగిరెడ్డి, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు బోయిని నరసింహులు అనారోగ్యంతో మం˘ణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎ˘లు వురు ఆర్థిక సహాయాన్ని అం దజేశారు. అందజేసిన వారిలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రూ.5వేలు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య రూ. 3వేలు, 50 కిలోల బియ్యం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ రూ.5వేలు. డిసిసి ఉపాధ్యక్షుడు వెలగల రాజయ్య 50కిలోల బియ్యం, శ్రీ పలుగుల మైసమ్మ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు రాజు 50కిలోల బియ్యం, 5కిలోల నూనె మృతుని కుటుంబానికి అందజేశారు. బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథపురంలో తెలంగాణ సాయుధపోరాట ఉత్సవాలు

**రాజాపేట ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధపోరాటాల 75వ, పారవత్సాల సందర్భంగా రఘునాథపురం గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రచ్చ నర్సింహులు గ్రామ శాఖ అధ్యక్షులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చిగుల లింగం మాట్లాడుతూ అమరవీరులు జంపాల వెంకట రాములు, ఏలూరు యదగిరి సూర ఉప్పలయ్య కాసోజి బ్రహ్మచారీ స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ అమరవీరులు ఆరుట్ల రామచంద్రరెడ్డితో కలిసి ఎన్నో పోరాటం నిర్వహించారన్నారు. దున్నేవాడికి భూమి కావాలని సాగిన పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య, దస్తగిరి, చిన్న శీను, మూలపోచయ, రాజేషు తదితరులు పాల్గొన్నారు.

## నేటికి 400 రోజుకు చేరుకున్న రఘునాధపురం జేఏసీ దీక్షలు

**రాజాపేటప్రభాతవార్త:**

రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామన్ని మండలం ఏర్పాటు చేయాలంటూ దీక్షలు కొనసాగుతుండగా నేటికి 400రోజుకు చేరుకొని ఉన్నాయి. ప్రభుత్వం పరిపాలన దిశగ పరిసరప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదలచేయాలని కోరుతూ మంగళవారం 399వ రోజు చుట్టూ ఉన్న గ్రామ ప్రజల సమక్షంలో మహిళలు యువకులు పెద్దలు కాల్వపల్లి నివాసులు ఇంజ మహేష్, ఇంజబాబు, పోచయ్య, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, చల్లూరి చిన్న పోశయ్య, కలకుంట్ల కొమురయ్య, బల్లనరహరి, సామల భాస్కర్, ఎలగందుల శ్రీనివాస్, బల్ల మహేష్, బల్ల బలరాజు, తెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.